# మన ఆరోగ్యం...మన చేతుల్లో...

○ మంత్రి విద్యార్థినిలకు సూచన.. ○ వసతి గృహ విద్యార్థులకు సామగ్రి పంపిణీ



**ధర్మవరం, జూలై 21, మనంన్యూస్ :** మనచుట్టూ ఉన్న పరిసరాలతో పాటు వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటామని రాష్ట్ర కుటుంబ నియంత్రణ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్, విద్యార్థులకు సూచించారు. మంగళవారం ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా

మిగతా 2లో


# మనం



అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 22 - జూలై - 2026 : పేజీలు 12


## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం.. ప్రజలు దాన్ని గుర్తించాలి



- నామాలలో సి.సి రోడ్లు ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- గ్రామంలో ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం
- రెండేళ్లలో రూ.100 కోట్ల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో రోడ్లు వేశాం
- నేడు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్న సునీత



**చెన్నేకొత్తపల్లి జూలై 21 మనంన్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని.. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి వచ్చే స్థానిక సంస్థల్లో ప్రజలు ఓట్లు వేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. చెన్నేకొత్తపల్లి మండలంప్యాదిండి పంచాయితీ నామాల గ్రామంలో రూ. 50లక్షలతో

మిగతా 2లో

# ఏమమ్మా.. శైలజా రామకృష్ణ ఇదేం పని!?

- కనపడినచోటల్లా.. 'మనం'పై కారుకూతలా..
- మిమ్మల్ని డబ్బు అడిగిన వారి వివరాలు బహిర్గతం చేయ్
- మీ కారణంగానే.. వరుణ్‌పై 'మనం' బృందం ఫోకస్ !
- అటు మా మీడియా సోదరులకు.. ఇటు పోలీసులకు తప్పుడు ఫిర్యాదులిస్తే ఊరుకోం










జూలై 8వ తేదీన 'మనం' దినపత్రికలో ప్రచురితమైన కథనం (ఫైల్)

**అనంతపురం, జులై 21 మనంన్యూస్ :**

మీరు చేస్తుందే తప్పు పని. ఆ తప్పులు బయటపడే, నేడు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. మీ కారణంగా వందలాది మంది బాధితులు పైసా.. పైసా.. కూడబెట్టుకున్న సొమ్ము పోగొట్టుకొని కన్నీరు పెడుతున్నారు. అందుకే **'మనం'** బాధితులకు అండగా మీపై ఫోకస్ పెట్టింది. మీ రక్షణ కోసం బాధితులకు అన్యాయం చేసేందుకే, మిమ్మల్ని మీరు రక్షించుకోవడం కోసం.. రాజకీయ పార్టీలను ఆశ్రయిస్తున్నారు. మొదట టీడీపీకి పోవాలని చూసింది వాస్తవం కదా.. అక్కడ 'ఛీ'కొట్టడంతోనే పాత పరిచయాలు ఉన్న వరుణ్ చెంతకు చేరారు. ఆ వివరాలను బయటపెట్టినందుకే వరుణ్ సైతం మిమ్మల్ని దూరంగా పెట్టాడు. అయితే మీరు వరుణ్‌తో దిగిన ఫోటోలు, వీడియోలు బాధితులకు వారి సొమ్మును ఎగ్గొట్టే ప్రయత్నం చేయడం నిజంగా కదా. నిస్కారణంగా మీకోసం ముందు బడిన జిల్లా అధ్యక్షుడు, అహుడా చైర్మన్ వరుణ్, నగర అధ్యక్షుడు బాబురావు, ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్యలు

మిగతా 02లో

## ఉనికి కోసమే వైసీపీ అసత్య ఆరోపణలు.. టీడీపీది అభివృద్ధి పాలన



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి సవిత
- పెనుకొండలో రూ. కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- కీయా సీఎస్ఆర్ నిధులతో నియోజకవర్గంలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు

**పెనుకొండ జూలై 21 మనంన్యూస్ :** వైసీపీ పార్టీ ఉనికి కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి సవిత విమర్శించారు. పెనుకొండ మండలం కురుబ వాండ్లపల్లి, హరిపురం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. హరిపురంలో రూ. 35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించి, హరిపురం-కురుబవాండ్లపల్లి మధ్య రూ. 50 లక్షలతో చేపట్టనున్న బీటీ రహదారి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం కనకదాసు విగ్రహం నుంచి ఎస్సీ, బీసీ కాలనీల వరకు రూ. 40 లక్షలతో నిర్మించనున్న సీసీ రహదారికి శంకుస్థాపన చేయగా, రూ. 34 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి కూడా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ...కీయా పరిశ్రమ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ప్రత్యక్ష, పరోక్షఉపాధిఅవకాశాలు పెరిగాయని, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. కీయా రాకతో భూముల విలువ పెరగడంతో పాటు ప్రాంత అభివృద్ధికి ఊతమిచ్చిందన్నారు. కీయా సీఎస్ఆర్నిధులద్వారానియోజకవర్గంలో సుమారు రూ. 20 కోట్లతో ఐటీఐ కళాశాల, ఆసుపత్రి అభివృద్ధి, అంగన్‌వాడీ భవనాలు, మునిమడుగులో చెక్‌డ్యామ్, గుట్టూరులో డైనింగ్ హాల్, రైతులకు ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తామని తెలిపారు. వైసీపీది దోపిడీ పాలన టీడీపీది అభివృద్ధి పాలన

మిగతా 2లో





## రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అఖిలేష్ యాదవ్‌లను నిర్బంధిడం అమానుషం

తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర,జులై 21, మనంన్యూస్:** పరీక్ష లీక్ లు నిరసిస్తూ లక్షలాది మంది విద్యార్థులు మంగళ వారం లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద శాంతి యుతంగా నిరసన తెలిపేందుకు వచ్చిన విద్యార్థులపై లాటి ఛార్జి చేయడం అమానుషంగా అతి దారుణంగాదాడులకు పాల్పడటం పట్లవిద్యార్థులకుశాంతి యుతంగా మద్దతుగా నిలిచి నందుకు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా, అఖిలేష్ యాదవ్ ఇతర ప్రతిపక్ష నాయకులను నిర్బంధి ంచడం అమానుషమని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరా రెడ్డి తీవ్రంగా ఖండిం చారు. మంగళవారం ఎక్స్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.



మిగతా 2లో

## ఏమమ్మా.. శైలజా రామకృష్ణ ఇదేం పని !?

*(మొదటి పేజీ తరువాయి)*

మీలాంటి తప్పుడు పనులు చేసేవారిని వెనకేసుకొచ్చినందుకే కదా.. 'మనం' ఫోకస్ పెడుతుంది వారి పైన కూడా. ఇంకా చెప్పాలంటే, ఆ ఇద్దరిలో ఓ మహానుభావుడు ఇసుక దోపిడీ, యల్లనూరు ఇసుక తరలింపులో తరిమిన ఘటన, ఇక బాబురావు గురించి పెద్దగా చెప్పనవసరం లేదు.. జనసేన పార్టీ అంటే ఆ ముగ్గురే అన్నట్లుగా పార్టీ కార్యక్రమాలను ఎవరినీ చేయనీయకుండా బాబురావు జనానికి చేసిన మోసాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. అనంత రూరల్ ప్రాంతంలోని టీవీ టవర్ వద్ద కొట్టాలు వేయించి పేదల నుండి ఫోన్ పేలు, పార్టీలో పదవులు ఇప్పిస్తామని కండువాలు కప్పి వసూళ్లు, ఇదంతా చాలదని.. తామంతా ఏకంగా డిప్యూటీ సీఎంకే బినామీలు అని చెప్పుకుంటూ మీరు చేస్తున్న అఘాయిత్యాలు ఉమ్మడి అనంతపురం జిల్లావ్యాప్తంగా వినిపిస్తున్నాయి. వాటన్నింటితో పాటు అహుడాలో జరుగుతున్న అక్రమ వసూళ్ల పర్వం, అనధికారిక వెంచర్లు అక్రమ బిల్డింగులను ప్రోత్సహిస్తున్న తీరు కూడా ప్రతి ఒక్కటీ 'మనం' వివరించే ప్రయత్నం చేస్తుంది.


శుక్రవారం - 10 - జూలై - 2026 : పేజీలు 8

వరుణ్ ఏందయ్యా ఇది..!

సంతకం లేని లెటర్ ప్యాడ్‌తో మనంకు సమాధానమా?

- ఊరంతా తెలిసిన దొంగలకు దండేసి దండం పెట్టడమేంటి..
- జాగ్రత్త వహించు నీ అభివృద్ధికి న"గరం మాటున వెన్నంటే వెన్నుపోటు
- పోటు రిపోర్టర్‌తో చాయ్ మహల్ లో డీల్ డమాల్ పై చర్చ
- మనం పై దుష్ప్రచారం ఆకాశంపై ఉమ్ము లాంటిదే
- ఆదరణ బాధితులు వందలు కాదు వేలల్లో
- ఏది వదలం త్వరలో మాక్ సొసైటీ బాగోతం వెలుగులోకి

జనసేన JANASENA

D.No- 129-18, Sree Balaji Residency, Sapthagiri Circle. ANANTAPURAMU - 515 001.

మనం https://www.manamepaper.com/clip/273706 Ananthapuram (10-7-2026)


సోమవారం - 20 - జూలై - 2026 : పేజీలు 12

12 వరుణ్ @ ఇయర్స్ ఇండస్ట్రీ

అనంతపురం, జూలై 19 మనంన్యూస్ :

మనం https://www.manamepaper.com/clip/278106 Ananthapuram (20-7-2026)

## రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అఖిలేష్ యాదవ్‌లను నిర్బందిడం అమానుషం

విద్యార్థులపై లాఠీలు, కన్నీటి వాయువుతో ప్రతిస్పందించిన మోదీ ప్రభుత్వం, ఇప్పుడు జవాబుదారీతనం కోరుతున్న ఎన్నికైన ప్రతినిధులపై తన యంత్రాంగాన్ని ప్రయోగించడం దుర్మార్గపు చర్య నన్నారు.ప్రజాస్వామ్యం చర్చల ద్వారా బలపడుతుందని, అంతేగాని అసమ్మతిని అణచివేయడం ద్వారా కాదన్నారు.మోడీ ప్రభుత్వం నాయకులను నిర్బంధించవచ్చు, కానీ విద్యార్థుల గొంతులనుఅణచివేయలేరన్నారు. వారి న్యాయమైన డిమాండ్‌ను తుడిచివేయలేరన్నారు.భారత యువతకు నిష్పక్షపాతమైన పరీక్షలు, ఉద్యోగాలు, గౌరవం, సమాధానాలు కావాలి తప్పా బలప్రయోగం కాదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులుడాక్టర్ ఎన్.రఘువీర రెడ్డి తీవ్ర స్థాయిలో అగ్రహారం వ్యక్తం చేసారు.

## పాలపాటి దిన్నె శ్రావణమాసం ఆలయ హక్కుల వేలం

**నల్లచెరువు, జూలై 21 మనంన్యూస్** : మండల పరిధిలో వెలసిన శ్రీ పాలపాటిదిన్నె అంజనేయస్వామి దేవస్థానంలో శ్రావణమాసానికి సంబంధించిన పూలహారాలు,విడి పూల విక్రయ హక్కు మరియు పార్కింగ్ రుసుము వసూలు హక్కుల కోసం మంగళవారం వేలం నిర్వహించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హక్కులు ఆగస్టు 13, 2026 నుంచి సెప్టెంబర్ 11, 2026 వరకు ఒక నెల కాలానికి కేటాయించారు. పూలహారాలు, విడి పూల విక్రయ హక్కును ఎం. రమేష్ రూ. 51,000కు దక్కించుకోగా, గత ఏడాది ఇదే హక్కు రూ. 50,000కు కేటాయించారు.పార్కింగ్ రుసుము వసూలు హక్కును ఎస్. గోవింద్ రూ. 1,61,000కుపొందారు. గతఏడాదిఈహక్కు రూ. 1,32,000కు లభించగా, ఈసారిగణనీయంగాఆదాయం పెరిగినట్లుఅధికారులుతెలిపారు.ఈ కార్యక్రమంలోఆలయ ఈవో బి. నరసింహరాజు,అస్వర్థ నారాయణస్వామి దేవస్థానం ఈవో సుబ్రమణ్యం,ఆలయ అర్చకులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.




## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం.. ప్రజలు దాన్ని గుర్తించాలి



నిర్మి ంచిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు భారీ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి నూతన రోడ్లను ప్రారంభించారు. మార్గమధ్యలో గ్రామస్థులు పూలవర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు కొన్ని విజ్ఞప్తులు చేశారు. అంగన్వాడీ పాఠశాలకు ఒక నూతన భవనం, గొల్లవాండ్లపల్లి గ్రామంలో రోడ్డు, ప్యాదిండిలో సచివాలయం కావాలని కోరారు. వీటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 100కోట్ల ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ నిధులు, జిల్లా పరిషత్ నిధులతో సిసి, బిటి రోడ్లు వేశామన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో సుమారు 25 కోట్లతో రోడ్లు వేసినట్టు తెలిపారు. ప్యాదిండి పంచాయితీలో 1.50 కోట్లతో రోడ్లు వేశామన్నారు. నామాల గ్రామంలో 75 లక్షలతో సిసి రోడ్లు వేయడంతో పాటు గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిలు, సచివాలయాలు ఇతర వాటిని అడిగారని... త్వరలోనే వాటిని కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రాధాన్యత వారీగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం కారణంగా అన్ని పనులు ఒకేసారి చేయలేకపోతున్నామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అనుభవంతో వాటన్నింటిని చక్కదిద్దుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బుధవారం రోజు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు పిల్లలకు తల్లికి వందనం అందేది కాదన్నారు. తక్కువ వేతనాలు ఉన్నవారికి ఇలాంటి పథకం అందకపోతే నష్టపోతారన్న ఉద్దేశంతో తాను కూడా అసెంబ్లీలో దీని గురించి మాట్లాడానన్నారు. ఈ ఏడాది నుంచి అంగన్వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం అందుతుందన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్తులంతా ఐక్యంగా ఉండిఒకమంచివ్యక్తినిఎన్నుకోవాలని సూచించారు. రెండేళ్లలోప్రభుత్వం చేసినఅభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను, గత ఐదేళ్లలో జరిగిన వాటిని ప్రజలే గమనించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## మన ఆరోగ్యం...మన చేతుల్లో...

విద్యార్థులకు ట్రంక్ బాక్సులు, బెడ్‌షీట్లు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, కార్పెట్లు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ద్వారా విద్యార్థుల్లో 46 రకాల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి డిజిటల్‌హెల్త్ రికార్డుఅందుబాటులోకితీసుకొస్తున్నామని,దీనివల్లఆరోగ్య వివరాలు జీవితాంతం సులభంగా అందు బాటులో ఉంటాయని చెప్పారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.కార్యక్రమంలోజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీరాముల నాయక్,ఎస్‌డబ్ల్యూఓవేణుగోపాల్,వార్డెన్‌స్లత, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.






## ఉనికి కోసమే వైసీపీ అసత్య ఆరోపణలు.. టీడీపీది అభివృద్ధి పాలన

అని మంత్రి సవిత వ్యాఖ్యానించారు. కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి పునాది వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని అన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రాయలసీమలో చెరువులు, నదులు జలకళతో కళకళలాడేందుకు ప్రభుత్వం చేపట్టిన సాగునీటి చర్యలే కారణమని పేర్కొన్నారు.రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, పరిశ్రమల స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరుగు తున్నాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న కీయా యాజమాన్యానికి మంత్రి సవిత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వాతి,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్ ప్రసాద్, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాజీ సింగల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, కురబవాండ్లపల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్ నాయుడు , గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ,త్రివేంద్రనాయుడు, బొట్టు నాగరాజు, బోయ రామకృష్ణ,వెంకటగిరిపాళ్యం శ్రీనివాసులు,గోపాల్, వడ్డి యల్లప్ప, వాసు దేవరెడ్డి, టీడీపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## మా విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డు పొందడం గర్వంగా ఉంది

– ఆర్థిక శాఖ మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందజేత – దేవరాజ్, వనజాక్షి,లుకు ఉపాధ్యాయులు అభినందనలు.



**కుందుర్పి, జూలై,21, మనంన్యూస్ ;** మండలం లోని యర్రగుంట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలికు ఈ పాఠశాల విద్యార్థులు యస్, దేవరాజు,కె,వనజాక్షి లు 2026 షైనింగ్ స్టార్ ప్రోగ్రాంలో ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందనిఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం మంత్రి చేతులమీదుగా అవార్డుఎంపికైన ఈ ఇద్దరు విద్యార్థులు జిల్లా , రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , జిల్లా కలెక్టర్ ,ఓ,ఆనంద్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డును అందుకున్నారు అని వివరించారు.ఆవిద్యార్థిని, విద్యార్థికీఉపాధ్యాయుల అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగాపాఠశాలప్రధానోపాధ్యాయుడు.జి,ఓబలేశు , ఉపాధ్యాయ బృందం విద్యార్థులను మరోసారి అభినందించారు. కష్టపడి చదివి మంచి పేరు తీసుకొచ్చినందుకు వారి ప్రతిభను చాటుకోవడంను ప్రశంసించారు. వారు ఇద్దరు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా లోని ఇతర విద్యార్థులుకు తాము తక్కువ కాదని నిరుపించేలా సత్తాచాటి యర్రగుంట పాఠశాల లో సాధించిన ఈ విజయం యర్రగుంట గ్రామ ప్రజలకు , మండలానికి అత్యంత గర్వకారణంగా నిలిచింది.



# నేడు ఎస్ కేఎం ఆధ్వర్యంలో నిరసన

**ధర్మవరం, జూలై 2, మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలో బుధవారం ఎస్ఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న పిలుపు నిచ్చారు. స్థానిక రైతుసంఘం కార్యాలయంలోమంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయనమాట్లాడారు...అమెరికాతో భారతదేశం వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి ఆగస్టు 17న ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంతకం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దానికి నిరసనగా ఎస్కేఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఇప్పటికే రైతులు సాగుచేసిన పంటలకు గిట్టుబాటుధర లేక,



పండినపంటలకు కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తామని, మొక్కజొన్నను రూ.2060లకే కొనుగోలు చేస్తామని ఎక్కడ బుధవారం నిరసన కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఇప్పటికే రైతులు సాగుచేసిన పంటలకు గిట్టుబాటుధర లేక పండిన పంటలకు కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని,మొక్కజొన్నను రూ.2060లకే కొనుగోలు చేస్తామని ఎక్కడ జరగలేదన్నారు. రైతులు ఇప్పటికే తీవ్రఇబ్బందులుపడుతున్నారని వాటిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. కార్పొరేట్ చేతుల్లో భూములు కోల్పోయి రైతులు నరకయాతనపడుతున్నారన్నారు.2013 భూసేకరణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయా లని ఆయన కోరారు.ఈ కోల్పోయి రైతులు నరకయాతన పడుతున్నారన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొనివిజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో ఏపీ చేనేత కార్మికసంఘం జిల్లా కన్వీనర్ జేవీరమణ, సీఐటీయూ సీనియర్ నాయకుడు ఎస్ఎచ్బాషా, ఏపీచేనేత కార్మికసంఘం పట్టణ అధ్యక్షులు ఖాదర్బాషా పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం

### - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్మవరంలో నిరసన



**ధర్మవరం, జూలై 21 మనంన్యూస్ :** నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) సత్యసాయి జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్మవరం కళాజ్యోతి సర్కిల్ వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గండాల సంతోష్ కుమార్, విద్యార్థి నాయకుడు ముసుగు మధు, సీపీఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి సాకల రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీలు, నిర్వహణలో చోటుచేసుకున్న వైఫల్యాల వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయని ఆరోపించారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టీఏ) వైఫల్యానికి కేంద్ర విద్యాశాఖ బాధ్యత వహించాలని, మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీట్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన ఆందోళనలకు విస్తృత మద్దతు లభించిందని తెలిపారు. శాంతియుత నిరసనలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్నిఖండిస్తూ,ప్రజాస్వామ్యహక్కులను పరిరక్షించాలని కోరారు. అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

# చిగిచెర్ల ఇజ్తిమాకు ప్రభుత్వ సహకారం

### మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ



**ధర్మవరం, జూలై 21, మనంన్యూస్ :** ధర్మవరం మండలం చిగిచెర్ల సమీపంలో నవంబర్ 26, 27 తేదీల్లో నిర్వహించనున్న ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి ఇజ్తిమా (ధార్మిక సమ్మేళనం) విజయవంతానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు.ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం ధర్మవరం, కదిరి ప్రాంతాలకు చెందిన ముస్లిం మతపెద్దలు మంత్రిని కలిసి ఇజ్తిమా నిర్వహణకు ప్రభుత్వ సహకారం కోరారు. వేలాది మంది పాల్గొనే ఈ ధార్మిక సమ్మేళనానికి తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరం, అత్యవసర సేవలు తదితర ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని వివరించారు.వినతిపై స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం సంతోషకరమన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలోనైతికవిలువలు,క్రమ శిక్షణ, మానవతా భావాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. చిగిచెర్లలో జరిగే జిల్లా స్థాయి ఇజ్తిమా విజయవంతానికి సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మంత్రి హామీపై ముస్లిం మతపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఇజ్తిమా నిర్వహణ కమిటీ సభ్యులు, ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో 10 మందికి ప్రత్యేక త్రీ వీలర్లు

### మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ



**ధర్మవరం, జూలై 21 మనం న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 10 మంది విభిన్న ప్రతిభావంతులకు రెట్రో-ఫిట్టెడ్ త్రీ వీలర్ మోటార్ సైకిళ్లను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ మంగళవారం పంపిణీ చేశారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాళ్ల వైకల్యం ఉన్న విభిన్న ప్రతిభావంతులు స్వతంత్రంగా ప్రయాణించేందుకు, విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి అవకాశాలను సులభంగా వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక వాహనాలు దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 10 చొప్పున మొత్తం 1,750 రెట్రో-ఫిట్టెడ్ త్రీ వీలర్ మోటార్ సైకిళ్లను అర్హులకు అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఒక్కో వాహనం విలువ సుమారు రూ.1.25 లక్షలు ఉంటుందని, సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించేలా వీటిని ప్రత్యే కంగా రూపొందించినట్లుతెలిపారు. ఈ వాహనాల ద్వారా లబ్ధిదారులుఆత్మవిశ్వాసంతో జీవనంసాగిం చడంతో పాటుస్వయంసమర్థతను పెం పొందించు కోగలరన్నారు.ధర్మవరం నియోజకవర్గానికి ఎంపికైన లబ్ధిదారులు వాహనాలనుఅందించిన రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి,మంత్రిసత్యకుమార్ యాదవ్ కుకృతజ్ఞతలుతెలిపారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,పార్టీనాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జీవానంద పాఠశాలలో 'ఎల్లో డే' నిర్వహణ

### జంక్ ఫుడ్ దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన



**ధర్మవరం , జూలై 21, మనంన్యూస్ :** ధర్మవరం మండలం జీవానంద పాఠశాలలో మంగళవారం 'ఎల్లో డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు పోషకాహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఉపాధ్యాయులు సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చిన్నప్పటి నుంచే పెంపొందిం చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సంజీవరెడ్డి, పృథ్వీ, నాగేశ్వర్‌రెడ్డి, రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వినోద్ కుమార్, ఉపాధ్యాయులు రాయపాటి ఉమాదేవి, ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబానికి టీడీపీ నేతల పరామర్శ

### రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత



**ధర్మవరం , జూలై 21, మనంన్యూస్ :** ధర్మవరం మండలం నాగలూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వీర ప్రతాప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం టీడీపీ నాయకులు పరామర్శించారు.ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు నాయకులు బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, తక్షణ సహాయంగా రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.పరామర్శ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి మహేష్ చౌదరి, లక్ష్మన్న, మేకల రామాంజనేయులు, గొట్లూరు శ్రీనివాసులు, ఫణికుమార్, విజయ్ సారథి, పోతుల నాగేపల్లి అదేప్ప, లింగప్ప, ఐటీడీపీ రాము, ఏలుకుంట్ల రమణ, బడన్నపల్లి కిష్ట్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ద్యామలాంభదేవికి ఆషాడ మాసం ప్రత్యేక విశేష పూజలు



**అమరాపురం,జులై 21,మనంన్యూస్:** కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా,తాలూకా హిరేగుంటనూరు గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగర వారి ఇంటి ఇలవేల్పు శ్రీ ద్యామలాంభ దేవికి ఆషాడ మాసం తొలి మంగళవారం విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు మంజునాథ,మనోజ్ స్వాములు తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు,పంచామృతభిషేఖం, కుంకు మర్చనలు జరిపి వివిధ రకాల పూలు, పూల మాలలతో ప్రత్యేక అలంకరణచేసి, నైవేద్యం సర్పించి మహామంగళహారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు.దేవస్థానం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాసోహం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఈ ప్రాంతవాసులేకాకుండాకర్నాటక,ఉమ్మడిఅనంతపురము జిల్లాలలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరుగుతున్న బ్రెయిన్ స్ట్రోక్స్

■ గోల్డెన్ అవర్ లో ప్రాణాలు కాపాడుదాం ■ వరల్డ్ బ్రెయిన్ డే - మెదడు ఆరోగ్యం ■ అందరికీ అందుబాటులో ■ న్యూరోసర్జన్ డా. మోహన మురళీకృష్ణ ఎన్

**అనంతపురం, జూలై 21, మనంన్యూస్ :** మనిషి శరీరాన్ని నియంత్రించే అత్యంత కీలక అవయవం మెదడు. ఆలోచనలు, జ్ఞాపకశక్తి, భావోద్వేగాలు, కదలికలు, మాట, నిర్ణయ సామర్థ్యం అన్నీ మెదడు పనితీరుపైనే ఆధారపడి ఉంటాయి. ప్రతి ఏడాది జూలై 22న ప్రపంచ మెదడు దినోత్సవాన్ని నిర్వహిస్తూ మెదడు ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది ప్రపంచ మెదడు దినోత్సవ థీమ్ "మెదడు ఆరోగ్యం: అందరికీ అందుబాటులో "గా నిర్ణయించారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమయానికి నాణ్యమైన న్యూరాలజీ, న్యూరోసర్జరీ సేవలు అందుబాటులో ఉండాలనే సందేశాన్ని ఈ థీమ్ ద్వారా ప్రపంచ న్యూరాలజీ సమాఖ్య ఇస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది స్ట్రోక్, ఎపిలెప్సీ,పార్కిన్సన్స్, అల్జీమర్స్, మెదడు కణితులు, తలకు గాయాలు వంటి నాడీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. వీరిలో చాలామందికి సకాలంలో నిపుణుల వైద్య సేవలు అందక శాశ్వత వైకల్యం లేదా ప్రాణాపాయం ఏర్పడుతోంది. అందుకే ప్రతి ప్రాంతంలో న్యూరో సేవలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు



సూచిస్తున్నారు. మెదడు ఆరోగ్యానికి పాటించాల్సిన అలవాట్లు రక్తపోటు, మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి.ధూమపానం,మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. సమతుల్య ఆహారం తీసుకోవాలి. రోజుకు 7-8 గంటలు నాణ్యమైన నిద్ర అవసరం. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. జ్ఞాపకశక్తిని పెంచే పుస్తకాలు చదవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం అలవాటు చేసుకోవాలి. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు. ఒక్కసారిగా చేయిలేదా కాలుబలహీనపడటం, ముఖం ఒకవైపు వంగిపోవడం మాట తడబడటం లేదా మాట్లాడలేకపోవడం తీవ్రమైన ఆకస్మిక తలనొప్పి చూపు మందగించడం లేదా రెండుగా కనిపిం చడం ఫిట్స్ రావడం తరచూ మతిమరుపు, గందరగోళం. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే న్యూరాలజిస్ట్ లేదాన్యూరోసర్జన్‌ను సంప్రదించి చికిత్స పొందాలి. ముఖ్యంగా స్ట్రోక్ వచ్చిన తొలి "గోల్డెన్ అవర్"లో చికిత్స అందితే ప్రాణాలను కాపాడడంతో పాటు శాశ్వత వైకల్యాన్ని నివారిం చవచ్చు.గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన అవసరం. అనంతపురం జిల్లాలోరక్తపోటు,మధుమేహం,జీవనశైలి మార్పుల కారణంగాస్ట్రోక్ కేసులు పెరు గుతున్న నేపథ్యంలో మెదడు ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన మరింత అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. తక్షణ నిర్ధారణ, ఆధునిక చికిత్సలు, పునరావాస సేవలు అందుబాటులో ఉంటే మెదడు సంబంధిత వ్యాధుల వల్ల కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటు న్నారు. "మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సమయానికి వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండటమే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది.

## గంగులవాయిపాళ్యంలో ఘనంగా శ్రీ కొల్లాపురి మహాలక్ష్మీజాతర మహోత్సవం

హాజరైన మాజీ ఎమ్మెల్యేలు వైటి ప్రభాకర్ రెడ్డి డాక్టర్ తిప్పేస్వామిలు



**మడకశిర,జులై 21,మనంన్యూస్:** మడకశిర మండలం గంగులవాయి పాళ్యంలో మంగళవారం శ్రీ కొల్లాపురి మహా లక్ష్మీ జాతర మహోత్సవంను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గంగులవాయి పాళ్యం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ప్రభాకర్‌రెడ్డి ఆహ్వానం మేరకు మడకశిర స్థానిక మాజీ ఎమ్మెల్యేలు,వైఎస్ కాంగ్రెస్ పార్టీ సిఇసి సభ్యులు వైటి ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ ఎం.తిప్పేస్వామిలతో పాటు మాజీ డిఎస్పీ ఓ.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు శ్రీ కొల్లాపురి మహాలక్ష్మీ అమ్మవారి పూజలో పాల్గొని మహా మంగళ హారతితీర్థ ప్రసాదంస్వీకరించారు.అనంతరంప్రభాకర్ రెడ్డినివాసంలో ఏర్పాటు చేసన జాతర మహోత్సవ విందు భోజనంలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు ,ప్రభాకర్‌రెడ్డికుటుంబసభ్యులకువారుశుభాకాంక్షలు తెలియజేసారు. వీరివెంట వైసిపి నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు

- కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి



**మడకశిర,జులై 21,మనంన్యూస్:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే వారి జన్మ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు, మాజీ మంత్రిడాక్టర్ రఘువీరారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషలతో ఆనందంగా నిండు నూరేళ్లువర్ధిల్లాలని ఆయున ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ 9 సార్లు ఎమ్మెల్యేగా,2 సార్లు లోక్ సభసభ్యులుగా,2సార్లురాజ్యసభ సభ్యులుగా,లోక్‌సభప్రతిపక్ష నేతగా,రాజ్యసభ ప్రతిపక్ష నేతగా150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన భారతదేశపు అత్యంత పురాతన జాతీయ పార్టీ "భారత జాతీయ కాంగ్రెస్" అధ్యక్షుడిగా దేశానికి సేవలం దిస్తున్నమల్లికార్జున ఖర్గే వారి సేవలను రఘువీరారెడ్డి కొనియాడారు.

## శివరంలో గ్రామీణ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనం నిర్మాణంనకు నిధులు మంజూరు

- పంచాయతీ రాజ్ శాఖ డిఇఇ వెంకటేశులు

**అమరాపురం,జులై 21,మనంన్యూస్:** అమరాపురం మండలం శివరం గ్రామంలో గ్రామీణ హెల్త్ సెంటర్ భవనం నిర్మాణంనకు నిధులు మంజూరైనట్లు పంచాయతీ రాజ్ శాఖ మడకశిర సబ్ డివిజన్ డి ఇఇ ఎం.వెంకటేశులు తెలిపారు.మంగళవారం శివరం గ్రామంలో హెల్త్ సెంటర్ భవనం నిర్మాణం పనులు ప్రారంభించేందుకు డిఇఇ తోపాటు,అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్.గణేష్ తదితరులు కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా డిఇఇ వెంకటేశులు మాట్లాడుతూ శివరంలో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ నిర్మాణం నకు పిఎం అభిమ్ పథకం ద్వారా రూ 42లక్షలు మంజూరు కావడంతో భవననిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.సాధ్యమైనంత త్వరగా గ్రామీణ హెల్త్ సెంటర్ భవనం నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పిఆర్ డిఇఇ ఎం.వెంకటేశులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి వాల్మీకి మంజునాథ్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఇరిగేపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమనకు అనూహ్య స్పందన

■ ప్రతి రైతులు పంటల భీమా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి ■ అగళి ఏఓ నాగరాజు



**అగళి,జులై 21,మనంన్యూస్:** అగళి మండలం ఇరిగేపల్లి గ్రామ పొలాల్లో మంగళ వారం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందని అగళి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు తెలిపారు.వాతావరణ పంటలు వేరుశనగ, పత్తి, దానిమ్మ, టమోటా, బత్తాయి పంటలు సాగుచేసిన రైతులు బీమాకు ఈనెల 24 లోపు ఇన్సూరెన్సు ప్రీమియంను తప్పనిసరిగా చెల్లించుకోవాలని ఏఓ తెలియజేసారు. పొలం పిలుస్తుందిలో భాగంగా అగలి మండలంలోని రైతులు పునర్వ్య వస్థికరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ఖరీఫ్ 2026 కింద వేరుశనగకు ఎకరాకు రూ 640 ,పత్తికి రూ 1900 , బత్తాయి రూ 2750, దానిమ్మకు రూ 3750 , టమోటాకు రూ 1600 , చొప్పున ఈ నెల24లోపు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంఖరీఫ్ 2026 కింద వరి పంటకు ఎకరాకు రూ 200, ఆగస్టు 15 తారీకు లోపు చేసుకోవాలన్నారు. ఎకరాకు మొక్కజొన్నకు రూ 165,కందులకు రూ 102, రాగి,ఆముదానికి రూ 80 ఈ నెల31వతారీకులోపు చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవాలనిరైతులకువివరిస్తూ అవగాహన కల్పించిన్నట్లు ఏ ఓ తెలిపారు. బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులు ఒకసారి బ్యాంకులకు వెళ్లి ఇన్సూరెన్స్ అయిందో లేదో చెక్ చేసు కోవాలన్నారు. రైతులు తమ పొలాల్లో ఏ పంట అయితే వేసి ఉంటారో అదే పంటకు రుణాలు తీసుకొని ఉండాలన్నారు.చెక్ చేసుకొని పంటలలో ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే చెక్ చేసుకోవాలన్నారు. అదే విధంగా రుణాలు తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ల ద్వారా గాని మీ సేవలో కానీ వాళ్ళ ఆధార్ కార్డు,భూమి పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్, పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని సెల్ఫ్ డెకరేషన్ ఇచ్చి వాళ్లు పండించే పైన తెలిపిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా అయన సూచించారు. ప్రీ మాన్ సూన్ డ్రైసోయింగ్, (పిఎండిఎస్) పెల్లటైజేషన్ గురించి ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని, ఎల్ నినో ప్రభావంను అధిగమించే విధంగా తక్కువ నీటితో సాగయ్యే పంటల సాగు చేయాలన్నారు. డ్రిప్పులు, స్ప్రింకలర్స్ కావలసిన రైతులు నమోదు నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, పెండింగ్ ఉన్న రైతులు ఏపీ ఎఫ్ఆర్ ఫార్మర్ ఐడి, మన రైతు మన బలం, పాడిపంటలు యూట్యూబ్ ఛానల్ కు సబ్ స్క్రిబ్ చేసుకోవాలని రైతులకు స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు,రైతుసేవాకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.




## మడకశిర నగర పంచాయతీ కమీషనర్ రవీంద్ర బాబుకు ఘన సన్మానం

- టిఎన్‌యూఎస్ ఉపాధ్యాయ సంఘం మండల నాయకులు

**మడకశిర,జులై 21,మనంన్యూస్:** మడకశిర నగర పంచాయతీ కమిషనర్‌గా సోమ వారం బాధ్యలను స్వీకరించిన ఎం.రవీంద్ర బాబును మంగళవారం తన కార్యాలయంలోటి ఎన్‌యూఎస్ ఉపాధ్యాయ సంఘం మడకశిర మండలం నాయకులు ఉపాధ్యాయులు ఎస్.చంద్ర మోహన్,జి ఎల్ చంద్రనాయక్, ఎచ్.ప్రభాకర్,విజి శ్రీనివాసులు తదితరులు మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి,పూల గుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ మడకశిర నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలను చేపట్టిన రవీంద్ర బాబు ప్రకాశం జిల్లాలో 24సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా టిఎన్‌యూఎస్ ఉపాధ్యా సంఘం నాయకుడిగా ఉన్నారన్నారు.ఇదిలా ఉండగా గ్రూప్ 2లో ఎంపికై మడకశిర కమిషనర్‌గా ఇక్కడ తన పదవి బాధ్యతలను స్వీకరించడం జరిగిందన్నారు.టి ఎన్ యా సి ఉపాధ్యా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు తాము కమిషనర్ ఎం.రవీంద్ర బాబును



మర్యాద పూర్వకంగా కలసి తొలి పరిచయం చేసుకుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌యూ ఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు ఎచ్ఎస్ సురేష్ కుమార్,ఎన్ సి వెంకటరముడు,బిఎస్ రామ కృష్టప్ప, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బూదిపల్లి గొల్లహట్టి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

■ ఎల్‌నినోపై రైతులకు ముఖ్య సూచనలు ■ పిఎండిఎస్ విత్తన గుళికల తయారీ ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన ■ గుడిబండ ఏఓ వీరనరేష్




**మడకశిర,జులై 21,మనంన్యూస్:** గుడిబండ మండలం,జమ్ములబండ పంచాయతీ బూదిపల్లి,గొల్లహట్టి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు గుడిబండ మండల వ్యవసాయ శాఖ అధికారి వీర నరేష్ తెలిపారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా బూదిపల్లి గ్రామంలో రైతులు తిప్పయ్య, గంగమ్మ, పెద్దిరన్న, శివకుమార్ వారిపొలంలో6ఎకరాలకు పిఎండిఎస్ వేయించడం జరిగిందన్నారు. ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితి నెలకొనడం జరిగిందన్నారు. అందుకే రైతులకు ఎల్‌నినోపైన ముఖ్య సూచనలు ఇవ్వడంజరిగిందన్నారు. అదేవిధంగా అంతర్పంటలు వేసుకోవాలని ,ఏపీసిఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్,సీడ్ పెల్లేటిజేషన్ చేసుకొని రైతులు విత్తన గుళికలను పొలంలో చల్లుకోవాల్సిందిగా రైతులకు తెలియజేయడశీ జరిగిందన్నారు.అదే విధంగా వర్షాభావ పరిస్థితుల నెలకొనడం వలన రైతులకు ఖరీఫ్ 2026 సీజన్ కు సంబంధించి రైతులందరూ కూడా వారు వేసిన పంటకు భీమా కట్టుకోవాల్సి ఒదిగాఅయన తెలిపారు. వాతావరణ ఆధారిత భీమాలో భాగంగా వేరుశనగ ఎకరాకు రూ 640, పత్తి రూ 1900, పంటకు భీమా డబ్బులు కట్టాలన్నారు. ఈ అవకాశం ఈనెల 24 వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఇంకా మూడు రోజులు గడువు మాత్రమేఉందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో భాగంగా కంది రూ102, ఆముదం రూ 100, మొక్కజొన్న రూ 165, రాగి రూ 100 ఒక ఎకరాకు భీమా కట్టుకోవాలన్నారు. ఈ పంటలకు ఈనెల జూలై 31 వరకు మాత్రమే అవకాశం ఉందన్నారు. వరి వేసిన రైతులకు ఆగస్టు 15 వరకు ప్రీమియంను చెల్లించే అవకాశం ఉందన్నారు. కావున రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఏఓ కోరారు. భీమా అప్లికేషన్ నందు రైతు యొక్క సంతకం ఉంటే సరిపోతుందన్నారు.డ్రిప్, స్ప్రిన్లర్ల వారోత్సవాలు ఈనెల జూలై 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.రైతులు మండలంలోని రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఏఓ వీర నరేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మంజుళ, ఏపీసి ఎన్ఎఫ్ మడకశిర ఎంటి రమేష్, మండల ఇంచార్జ్ రఘు, రైతు సేవ కేంద్రం అధికారులు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో క్రీడా పోటీలు



**ఆత్మకూరు జూలై 21 మనంన్యూస్** : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం అనంత క్రీడా ఛాంపియన్షిప్ 2026 లో భాగంగా వాలీబాల్ కబడ్డీ కోకో క్రీడా పోటీలు నిర్వహించారు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ హై స్కూల్స్ కేజీబీవీ హోలీ స్పిరిట్ పాఠశాలలో పాల్గొన్నాయి వాలీబాల్ బాయ్స్‌లో జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు విన్నర్ గాను బి యాలేరు విద్యార్థులు రన్నర్ గాను నిలిచారు వాలీబాల్ గర్ల్స్ విభాగంలో బి ఆలేరు విద్యార్థినిలు విన్నర్ గాను తోపుదుర్తి విద్యార్థినిలు రన్నర్ గాను నిలిచారు కాబట్టి బాయ్స్ విభాగంలో ఆత్మకూరు విద్యార్థులు విన్నర్ హోలీ స్పిరిట్ రన్నర్‌గా నిలిచారు బాయ్స్ విభాగంలో ఆత్మకూరు విన్నర్ సనపరన్నారుగా నిలిచారు గర్ల్స్ కబడ్డీ విభాగంలో కేజీబీవీ విన్నర్ బి ఆలేరు రన్నర్ గా నిలిచారుకోకోగన్స్‌విభాగంలోసనపవిద్యార్థులు విన్నర్ హోలీస్పిరిట్ విద్యార్థులారా నిలవడం జరిగాయి విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు ఆత్మకూరు ఎస్సై గౌతమ్‌చేతులమీదుగామెడల్స్‌అందజేశారు లక్ష్మీదేవి ఉపాధ్యాయుల నంద జగదీష్ నల్లప్ప శ్రీవాణి మంజుల గౌసియా గోవర్ధన్ శ్రీనివాసులు పాఠశాల సిబ్బంది పార్వతి టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు



# సాగునీరు కోసం పోరాటం

■ హంద్రీనీవా కాలువను పరిశీలించిన సిపిఐ బృందం ■ అధికార ప్రతిపక్ష పార్టీల వైఖరిపై ఆగ్రహం ■ ప్రజా సమస్యల పరిష్కరణకు దృష్టి పెట్టాలి

**ఆత్మకూరు జులై 21 మనం న్యూస్ :** పందిరి నివాకాల ద్వారా రైతులకు సాగునీరు అందించే వరకు పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్ పేర్కొన్నారు మంగళవారం ఆత్మకూరు మండల పరిధిలోని పంపునూరు సమీపాన హంద్రీనీవా కాలువను సిపిఐ రాష్ట్ర నాయకుడు జగదీష్ ఆధ్వర్యంలో సిపిఐ బృందం పరిశీలించారు ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ అధికార పార్టీ టిడిపి ప్రతిపక్ష పార్టీ వైసిపి హంద్రినివ్వకాలను పరిశీలిస్తూ ఒకరినొకరు సవాళ్లు ప్రతి సవాలనుకుంటున్నారు తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపించారు



కాలువ వెడల్పు చేసి 50 నుంచి 60 టీఎంసీల నీటిని తెచ్చామని గొప్పలు తప్ప ఆచరణ లేదన్నారు రాయలసీమ కరువు నివారణ చేయాలంటే హంద్రీనీవానీరేప్రధాని ఆధారమన్నారు హంద్రీనీవా నీరు కుప్పంకు తీసుకెళ్లాలన్న ఒక ఉద్దేశం తప్ప రైతులకు సాగునీరు అందించాలన్న లక్ష్యం విస్మరించారన్నారు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ గోపాల్ అనంతపురం మండల కార్యదర్శి నరేష్ ఆత్మకూరు మండల కార్యదర్శి శివ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ సిపిఐ నాయకులు ఓబులేసు సరస్వతమ్మ నల్లమ్మ కృష్ణమూర్తి తిరుపాల్ నాయక్ గోపాల్ నాయక్ వెంకటేష్ తులసి నాయక్ తదితరులుపాల్గొన్నారు.

# వైయస్ జగన్‌ని కలిసిన సాకే శైలజనాథ్



**గార్లదిన్నె జూన్ 21 మనంన్యూస్** : తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తో శింగనమల నియోజకవర్గ నాయకులు సమావేశమయ్యారు.ఈ సమావేశం శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి శింగనమల నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు ఓబిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# ధరణి రైతులకు ఆదర్శ సహకార సంస్థ

## టింబక్టు కలెక్టివ్ చైర్మన్ బబ్లు గంగూలీ






**చెన్నేకొత్తపల్లి జూలై 21 మనం న్యూస్ :** ధరణి వ్యవసాయ మరియు మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం 18వ వార్షిక మహాసభ మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టింబక్టు కలెక్టివ్ చైర్‌పర్సన్ బబ్లుగంగూలీ,సెక్రటరీమేరీ వట్టమట్టం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య, ఆర్గానిక్ ప్రోగ్రామ్ మేనేజర్ మహేష్, ఎంటర్‌ప్రైజెస్ మేనేజర్ మరియు ధరణి సీఈఓ రమేష్ కుమార్, అలాగే టింబక్టు కలెక్టివ్‌కు చెందిన ఇతర మేనేజర్లు, పాలకవర్గ సభ్యులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. కోలాటం ప్రదర్శనతో ప్రారంభమైన మహాసభలో వార్షిక నివేదిక, సభ్యత్వ విస్తరణ, పంట ప్రణాళిక, మహిళా రైతుల సాధికారత, సేంద్రియ వ్యవసాయ అభివృద్ధి, ధరణి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా బబ్లు గంగూలీ మాట్లాడుతూ మహిళా రైతుల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ ధరణిని రైతులకు ఆదర్శ సహకార సంస్థగా తీర్చిదిద్దేందుకు టింబక్టు కలెక్టివ్ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. సుకన్య మాట్లాడుతూ వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొంటూ సేంద్రియ వ్యవసాయం, సామూహిక మార్కెటింగ్, మహిళల ఆర్థిక సాధికారతకు ధరణి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, రైతుల ఆదాయం పెంపు కోసం మరింత సమగ్రంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**గుడిబండ జులై 21 మనం న్యూస్ :** గుడిబండ మండలం పి సి గిరి గ్రామంలో మంగళవారం సిద్దేష్ వయసు 40 అను అతను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య గుడిబండ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. పొలంలో ఉన్న చెట్టుకు భర్త సిద్దేశ్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు ఫిర్యాదుల పేర్కొంది. మాకు ఎటువంటి ఇబ్బందులు కానీ మనస్పర్ధలు కానీ అప్పులు కానీ లేవని మా భర్త ఉరివేసుకొని చనిపోవడం పై నాకు అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులు పేర్కొంది. మృతిపై విచారించి మాకు న్యాయం చేయాలని ఫిర్యాదులు పేర్కొంది. మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడిబండ ఎస్సై సురేష్ బాబు తెలిపారు.

## కమ్మూరు ఫారెస్ట్‌లో సీడ్ బాల్స్ కార్యక్రమం

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాధవి..



**కూడేరు జులై 21 మనంన్యూస్** : మండల పరిధిలోని కమ్మూరు ఫారెస్ట్ అడవులలో సీడ్‌బాల్స్‌కార్యక్రమాన్నిమంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అనంతపురం ఫారెస్ట్ ఆఫీసర్ శివరాం ఆదేశాల మేరకు కమ్మూరు ఫారెస్ట్ నందు, కూడేరు రిజర్వ్ ఫారెస్ట్ నందు ,సీడ్ బాల్స్ అనగా సీతాఫలం,చింత, వేపా,రావి,మర్రి, జువ్వి, మేడి వివిధ రకరకాల విత్తన బంతులను సోమవారం రాత్రి కురిసిన వర్షానికి, తేమ ఎక్కువ కావడంతో, అడవి నందు అటవీ శాఖ అధికారులు,ఈ విత్తన బంతులను అడవి నందు సుమారుగా 40 వేల విత్తనబంతులను రిజర్వ్ ఫారెస్ట్ నందు వేద చల్లడం అయినది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,మాధవి, శ్రీకాంత్ రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు



## పంట భీమాను నమోదు చేసుకోండి

మండల వ్యవసాయ అధికారి



**బొమ్మనహాల్ జూలై 21 మనంన్యూస్** : మండల వ్యాప్తంగా ఉన్న అర్హులైన ప్రతి రైతు సాగు చేసిన పంట కు భీమా చేసుకోవాలని ఆ శాఖా మండల వ్యవసాయ అధికారి సాయి కుమార్ తెలిపారు.కావున వేరుశనగ రూ. 640,పత్తి రూ. 1140, దానిమ్మ రూ. 3750, బత్తాయి రూ. 2750, అరటి రూ. 3000,టమోట రూ. 1600 పైన తెలిపిన పంటల వారీగా భీమా ప్రీంయం చెల్లించడానికి ఆఖరి తేదీ 15 జూలై 2026 లోపు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లేపాక్షి బీజేపీ మండల అధ్యక్షుడు

**లేపాక్షి,జూలై 21, మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, వైద్య శాఖ మంత్రి,ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ అలాగే భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీ జి.ఎం. శేఖర్ స్వామిని లేపాక్షి మండల బీజేపీ అధ్యక్షులు ఎం. నరసింహామూర్తి ధర్మవరంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా లేపాక్షి మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై మంత్రికి, జిల్లా అధ్యక్షుడికి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు.మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ స్వామి పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేయాలని నరసింహామూర్తికి సూచించారు. లేపాక్షి మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# నియోజకవర్గానికి కరోనా లాంటి ప్రమాదకరమైన వ్యక్తి విశ్వేశ్వర్ రెడ్డి




- మంత్రి పయ్యావులను విమర్శించే అర్హత మీకు లేదు
- పయ్యావుల కేశవ్ గురించి ఇలాగే మాట్లాడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటావు
- తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య

**బెలుగుప్ప జూన్ 21 మనం న్యూస్** : నెల్లూరులో ఓ మాట ఉరవకొండలో ఓ మాట మాట్లాడుతూ ఎప్పుడు పార్టీలు మార్చే విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గానికి కరోనా లాంటి ప్రమాదకరమైన వ్యక్తిని, అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవును విమర్శించే అర్హత మీకు లేదని,పయ్యావులకేశవ్ గురించి ఇలాగే మాట్లాడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటావని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద తిప్పయ్య హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోనితెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మల్లికార్జున అదే విధంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. కన్వీనర్ సునీల్ అధ్యక్షతన వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు బి. మల్లికార్జున తగ్గుపర్తి రాధాకృష్ణ అదే విధంగా ఆవులన్న మాజీ సర్పంచ్ రామ్మోహన్ చౌదరిలు మాట్లాడుతూటైగర్ లాంటి వ్యక్తి పయ్యావుల కేశవ్ అనికోతలరాయుడు కాదు, నీవే కుతల రాయుడివి, అభివృద్ధి చేయడంలో పయ్యావులకి నువ్వు ఎప్పుడు వెనకనేనీకు మతిభ్రమించినట్లుంది మంచి వైద్యనితో చికిత్స చేయించుకో ఇలానే మాట్లాడితే భవిష్యత్తు లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటావు జాగ్రత్త అంటూ వారు హెచ్చరించారు. ఈ నియోజకవర్గానికి నువ్వు కరోనా లాంటి వాడివి నీ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఎంత నీచానికైనా దిగజారుతావు అని వారు తెలిపారు.అసెంబ్లీనే గడగడలాడించే పయ్యావులకు నీవు ఏ మూలకు సరిపోవని వారు పేర్కొన్నారు. 2014 సంవత్సరంలో మా తెలుగుదేశం ప్రభుత్వం పేదల కోసం నిర్మించడానికి భూములను కొనుగోలు చేశామని వారు తెలిపారు. మీ ప్రభుత్వంలో ఒక సెంటైనా భూములనుకున్నారా పేదలకు ఇచ్చారని వారు విశ్వేశ్వర్ రెడ్డిని ప్రశ్నించారు. ఇలా చవాకులు అవాకులు మాట్లాడితే తాము సహిం చబోమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సర్పాపురం ప్రసాద్ ఎలగల వంక సురేష్, వేదమూర్తి, గంగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్,వీరన్న, బెలుగు మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అంగడి శ్రీరాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేపర్ లీక్ లు నిరసిస్తూ నిరసన చేపట్టిన విద్యార్థులు పట్ల దాడులు అమానుషం

- బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు రఘువీరారెడ్డి మనవడు అరణ్యవీర్




**మడకశిర,జులై 21,మనంన్యూస్:** పరీక్ష పేపర్లు లీక్ పట్ల నిరసిస్తూ మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన లక్షలాది మంది విద్యార్థులపై ఢిల్లీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతూ బాష్పవాయువు ప్రయోగించడం విచిత్రంగా లాఠీ ఛార్జ్ చేయడం నిరసిస్తూ బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద మంగళవారం లక్షలాది మంది విద్యార్థుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ఉద్యమానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి మనవడు నీలకంఠాపురం అరణ్యవీర్ విద్యార్థులకు సంఘీ భావం తెలిపారు.పేపర్ లీక్ లు లేవు,సేవ్ మై ఫ్యూచర్ అంటూ తన చేతుల్లో ప్ల కార్డులు పట్టుకుని,నిష్పాక్ష పాతంగా,పారదర్శకమైన పరీక్ష విధానాన్ని కోరుతూ లక్షలాది మంది విద్యార్థులకు మద్దతుగా రఘువీరారెడ్డి మనవడు నీలకంఠాపురం అరణ్య వీర్ సంఘీభావం తెలియజేయడం విశేషం.



# ఎంపీడీవో, జూనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్‌కు వెల్ఫేర్ అసిస్టెంట్ వినతి

**అనంతపురం, జూలై 21 మనంన్యూస్** : తనను కులం పేరుతో మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న పుట్లూరు మండలం ఎంపీడీవో అలివేలమ్మ, జూనియర్ అసిస్టెంట్ గురు తేజలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మద్దిపల్లి స్వర్ణ గ్రామవెల్ఫేర్‌అసిస్టెంట్ యల్.రామాంజి నేయులు సోమవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్లూరు మండలం మద్దిపల్లి స్వర్ణ గ్రామంలో సంక్షేమ, విద్య సహాయ కులుగా పనిచేస్తున్నాను. పుట్లూరు ఎంపీడీవో, ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ గురుతేజ తనను కులం పేరుతో మానసికంగా వేదిస్తున్నారన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 11న పుట్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలి వేలమ్మపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో అప్పటి అనంతపురం డివిల్డిఓ విచారించినప్పుడు నాకు న్యాయం చేయక పోగా, మీ బార్య ఎక్కడ పనిచేస్తున్నారో చెప్పు చాలు.మేము ఆర్ ఎం తో మాట్లాడి ఎలా ఉద్యోగం చేస్తారో అని వ్యక్తిగతం గా, బ్లాక్ మెయిల్ చేశా రన్నారు. జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడానికి మీకు హక్కు ఎవరిచ్చారని మాట్లాడారు. అంతే కాకుండా ఎంపీడీవో పలుమార్లు నన్ను ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని మధ్యవర్తులతో, ఇతర అధికారులతో కూడా ఒత్తిడి చేయించడం జరిగిందన్నారు. అయినా కూడా నేను వెనక్కి తీసుకోలేదన్నారు. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా నాకు ఇటీవల మలేరియా జ్వరం వచ్చిన కారణంగా మెడికల్ లీవ్ దరఖాస్తును పుట్లూరు ఎంపీడీవో కార్యాలయానికి రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. అయితే ఆ దరఖాస్తు వెనక్కి వచ్చిందన్నారు. ఈ విషయంపై అక్కడ పనిచేసే జూనియర్ అసిస్టెంట్ గురుతేజను కలిసి అడగగా... నేనే వెనక్కి పంపానని చెప్పారన్నారు. అలా వెనక్కి పంపాలని ఉందా? అని నేను అడిగితే నువ్వేమన్న నా బామ్మర్దివా ,నీకుఅన్నిచెప్పాలనా , నీకు పనిచేయడం చేతకాదు కానీ, ఇక్కడికి వచ్చి షో చేస్తున్నవా అంటూ, పోయి ఎంపీడీవోను అడుక్కో అంటూ ఇంకా పేపరు మీద రాయలేని బూతులతో నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ, ఆఫీసులో మహిళలు ఉన్నారని నేనువారించినవినకుండా, నాపై దాడిచేసే విధంగా బూతులతో రెచ్చిపోయార న్నారు. ఈ విషయంపై ఎంపీడీవోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే



ఇద్దరినీ పిలిపించి విచారిస్తుండగా.... ఎంపీడీవో ముందే అవును కోపం వచ్చింది, కోపం లో బూతులువస్తాయిఅని జూనియర్ అసిస్టెంట్ చెప్పడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్న కూడా ఎంపీడీవో మౌనంగా ఉండి పోయారన్నారు. సంఘటన జరిగిన రోజు ఆఫీసులో లేని ఏవో కూడా విచారణ జరుగుతున్నప్పుడు వచ్చి నీదే తప్పు అన్నట్లు నాతో వాదిస్తూ, మాట్లాడటం జరిగిందన్నారు. జూనియర్ అసిస్టెంట్ గతంలో కొంతమంది ఉద్యోగులతో కూడా ఇలా బూతులు మాట్లాడుతూ ప్రవర్తించడం జరిగిందన్నారు. కావున తనను ఉద్యోగంలో చేరినప్పటి నుండి వేధిస్తున్న ఎంపీడీవో, జూనియర్ అసిస్టెంట్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకుజిల్లాకలెక్టర్‌సానుకూలంగా స్పందించారు.

## వైసీపీ అధినేత జగన్‌ను కలిసిన కాగజ్ ఘర్ రిజ్వాన్



అనంతపురం, జూలై 21 మనంన్యూస్ : తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని మంగళవారం జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం కూటమిప్రభుత్వపాలనలో మైనారిటీల పరిస్థితిపై జగన్ మోహన్ రెడ్డికి రిజ్వాన్ వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలపై జరుగుతున్న దాడులు, అరాచకాల గురించి ఆయన అధినేత దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా, సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం మైనారిటీలను ఏ విధంగా వంచిస్తోందో, పథకాలు అందకుండా ఎలా మోసం చేస్తోందో వివరించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మైనారిటీలకు అందిన సంక్షేమం, భద్రతలను గుర్తుచేస్తూ.. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై పార్టీ పరంగా పోరాడాలని చర్చించారు. కార్యక్రమంలో కాగజ్ ఘర్ రిజ్వాన్‌తో పాటు రాష్ట్ర హజ్ కమిటీ మాజీ చైర్మన్ గౌసల్ ఆజమ్, నెల్లూరు జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ మీరా బాషా, రాష్ట్ర మాజీ మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ నిజాం,గుడివాడ మైనారిటీ నాయకులు సయ్యద్, పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన వారిపై బెదిరింపు చర్యలా?



కణేకల్ జూలై 21 మనం న్యూస్ : మండల కేంద్రంలోని రామ్ నగర్ హెచ్ ఎల్ సి కెనాల్ నుండి ఇందిరమ్మ కాలని కి పోవు దారి గుండా నిత్యం ఇండెన్ గ్యాస్ గోడెన్‌కు ఖాళీ, నిండు గ్యాస్ సిలిండర్ లతో ప్రయాణిస్తున్న వాహనాలు ఈ నేపథ్యంలో చాలా సంవత్సరాలనుండి ఆరోడ్డు గుంతలు గుంతలుగా మారింది. ఆ రోడ్డుకు ఇరు వైపుల ఉన్న నివాసులు వారి ఇంటికి రోజు వెళ్లాలన్న, చిన్న పాటి వర్షం కురిసినచాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నామని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన రోడ్డు గురించి పట్టించుకున్న నాథులే లేరని మండిపడ్డారు. ఇక ఏమి చేయాలనీ స్థితిలో వృధాగా ఉన్న సిమెంట్ పెల్లుతో కూడిన మట్టితో గుంతలు గుంతలు ఉన్న వాటిని పూడ్చిన వారిని కణేకల్ ఇండెన్ గ్యాస్ నిర్వాహకులు పోలీస్‌ల నుండి కూడా బెదిరింపు చర్యలకు పాల్పడడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసిన మట్టిని వేసిన వారి తోనే చదును చేయించడం గమనర్హం. ఇండెన్ గ్యాస్ గోడెన్ జన నివాసం ఉన్న చోట ఉండడం ఒక ఎత్తు ఐతే రాత్రి పగలు తేడా లేకుండా భారీ వాహనాలు రావడం, ముఖ్యంగా రాత్రి సమయంలో భారీ శబ్దం రావడంతో నిద్ర పట్టడం లేదని వారు వాపోతున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోడెన్‌ను దూరంగా మార్చేలా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుచున్నారు.

## శ్రీ కొల్లాపురి మహాలక్ష్మీ జాతర మహోత్సవంలో జడ్పీటీసీ అధ్యక్షుడు అనంతరాజు

మడకశిర,జూలై 21,మనంన్యూస్: మడకశిర మండలం గంగులవాయి పాల్యంలో మంగళవారం జరిగిన శ్రీ కొల్లాపురి మహాలక్ష్మీ జాతర మహోత్సవంలోకుంచిటిగర సంఘంఅధ్యక్షుడు,రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి.ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయనతో పాటు వైసిపి నాయకులు తననివాసంలో ఏర్పాటుచేసిన జాతర మహోత్సవం విందుభోజనంలో పాల్గొన్నారు. రెడ్డి కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలియ జేశారు.వీరి వెంట రొళ్ల వైసిపినాయకులు నరసింహ రెడ్డి,నగేష్,అడ్వకేట్ రంగనాథ్, రవి,పాల్గొన్నారు.



# రూ.5.20 కోట్లతో ఎంపీఆర్ డ్యాం ఆధునీకరణ పనులు..

### నాణ్యతపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక దృష్టి



గార్లదిన్నె, జూలై 21 మనంన్యూస్ : మండల పరిధిలోని మిడ్ పెన్నార్ రిజర్వాయర్ (ఎంపీఆర్) వద్ద రూ.5.20 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆధునీకరణ పనులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. డ్యాం భద్రత, సాగునీటి నిర్వహణ సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చే లక్ష్యంతో జరుగుతున్న పనుల పురోగతిని ప్రత్యక్షంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీఎస్‌సీ (ఎంపీస్సీ ) స్లూయిస్‌కు కొత్తగా తయారు చేసిన మూడు స్టీల్ గేట్లను పరిశీలించారు. గేట్ల తయారీలో ఉపయోగించిన మెటీరియల్ నాణ్యత, రోలర్ అసెంబ్లీలు, గైడ్ ఫ్రేమ్ అమరికలు, వెల్డింగ్ ప్రమాణాలు, ఇతర యాంత్రిక భాగాలను పరిశీలించి, ఎలాంటి లోపాలకు తావు లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మూడు స్లూయిస్ గేట్లకు సంబంధించిన ఎంబెడెడ్ మెకానికల్ పార్ట్స్, గైడ్ ట్రాక్‌లు, రోలర్ ట్రాక్‌లు, యాంకర్ ప్లేట్లు తదితర భాగాల ఏర్పాటు పనులను పరిశీలించారు. ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, సాంకేతిక నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తదుపరిరిజర్వాయర్,స్పిల్‌వే,స్లూయిస్ ప్రాంతాలను సందర్శించి, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేయాలని, భవిష్యత్తులో డ్యాం నిర్వహణ సులభంగా ఉండేలా అన్ని పనులు శాశ్వత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. రైతులప్రయోజనాలేప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, సాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగ కుండా పనులను సమన్వయంతోనిర్వహించాలని అధికారులకు సూచించారు. డ్యాం భద్రత విషయంలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులో నాణ్యతతో పనులను పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని స్పష్టంచేశారు. ఈకరినీ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఇఇ జీనిర్లు, సాంకేతిక నిపుణులు, కాంట్రాక్టర్ ప్రతి నిధులు, సంబంధిత అధికారులు పాల్గొని పనుల పురోగతిపై ఎమ్మెల్యేకు వివరాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు గుత్తా హరి తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం.. ప్రజలు దాన్ని గుర్తించాలి

- నామాలలో సి.సి రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- గ్రామంలో ఎమ్మెల్యే సునీతకు ఘనస్వాగతం
- రెండేళ్లలో రూ.100 కోట్ల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో రోడ్లు వేశాం
- నేడు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్న సునీత



అనంతపురం జూలై 21 మనంన్యూస్ : ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని.. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలనుచూసి వచ్చే స్థానిక సంస్థల్లో ప్రజలు ఓట్లు వేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయితీ నామాల గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు భారీ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి నూతన రోడ్డును ప్రారంభించారు. మార్గమధ్యలో గ్రామస్థులు పూలవర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు కొన్ని విజ్ఞప్తులు చేశారు. అంగన్వాడీ పాఠశాలకు ఒక నూతన భవనం, గొల్లవాండ్లపల్లి గ్రామంలోరోడ్డు,ప్యాదిండిలో సచివాలయం కావాలని కోరారు. వీటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 100కోట్ల ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ నిధులు, జిల్లా పరిషత్ నిధులతో సిసి, బిటి రోడ్లు వేశామన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో సుమారు 25 కోట్లతో రోడ్లు వేసినట్లు తెలిపారు. ప్యాదిండి పంచాయితీలో 1.50 కోట్లతో రోడ్లు వేశామన్నారు. నామాల గ్రామంలో 75 లక్షలతో సిసి రోడ్లు వేయడంతో పాటు గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిలు, సచివాలయాలు ఇతర వాటిని అడిగారని... త్వరలోనే వాటిని కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రాధాన్యత వారీగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం కారణంగా అన్ని పనులు ఒకేసారి చేయలేకపోతున్నామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అనుభవంతో వాటన్నింటిని చక్కదిద్దుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బుధవారం రోజు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు పిల్లలకు తల్లికి వందనం అందేది కాదన్నారు. తక్కువ వేతనాలు ఉన్నవారికి ఇలాంటి పథకం అందకపోతే నష్టపోతారన్న ఉద్దేశంతో తాను కూడా అసెంబ్లీలో దీని గురించి మాట్లాడానన్నారు. ఈ ఏడాది నుంచి అంగన్వాడీసిబ్బందికికూడాతల్లికివందనం అందుతుందన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థులంతా ఐక్యంగా ఉండి ఒక మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను,గతఐదేళ్లలోజరిగిన వాటిని ప్రజలే గమనించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



# హత్య కేసు చేదింపు ముద్దాయిల అరెస్టు

బుక్కరాయసముద్రం జూలై 21, మనం న్యూస్: బుక్కరాయసముద్రం గ్రామ పరిధిలోని కేవీస్ నగర్ నందు బాబావలి వయస్సు, 29 సం.. తండ్రి బాబా ఫక్రుద్దీన్ మారుతి నగర్ అనంతపురం టౌన్, అతని మామ బషీర్ ఇతని కొడుకులు జుబేర్, సమీర్ ఇంకా వారి బంధువులు షహన్నా, సాదిక్,బిలాల్ మరియు మృతుని భార్య గౌసియా, మృతుని అత్త రమ్య బి అనువారు కట్టెలతో కొట్టి, చాకులతో విచక్షణారహితంగా పొడిచి నందున బాబా వలి చనిపోయినాడు. పరారీలో ఉన్న నిందితులను పోలీసులు వలవేసి పట్టుకున్నారు. హత్య నేపథ్యం... హతుడు బాబావాలి ముద్దాయి అయిన బషీర్ కూతురు గౌసియా లు ఇప్పటికి సుమారు 11 సంవత్సరాల క్రితం ఒకరికొకరు ప్రేమించుకుని వారి పెద్దల అంగీకారంతో వివాహము చేసుకున్నారు. వివాహమైన తర్వాత హతుడు తన భార్యను పుట్టింటి నుండి బంగారు మరియు డబ్బులు తీసుకురమ్మని వేధిస్తూ మరియు గొడవపడుతూ ఆమెను ఎప్పుడూ కొట్టేవాడని ఆమె తల్లిదండ్రులు బావమరుదులను చంపుతా నంటూ బెదిరిస్తూ ఉండినాడనీ ఈ వేధింపులు మరియు బెదింపులు తట్టుకోలేక బషీర్ తన అల్లుని వేధింపులు బెదిరింపులు తట్టుకోలేక తన బంధువులతో కలిసి అతనిని ఎలాగైనా కడతేర్చాలని నిర్ణయించుకొని 18. 7. 2026వ తేదీ సాయంత్రం 4:30 గంటల సమయంలో హత్య చేసినట్లు పోలీసులు విచారణలో తెలియ వచ్చింది.



# చెత్త రహిత మున్సిపాలిటీగా అనంతపురం పట్టణాన్ని తీర్చిదిద్దుతాం

■ త్వరలో రూ.17.50 కోట్లతో ఫ్రెస్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ■ ఏపీ రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లు



**అనంతపురం, కలెక్టరేట్ జూలై 21 మనంన్యూస్ :** అనంతపురం మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఏపీ రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లు పేర్కొన్నారు. మంగళ వారం ఆం.ప్ర రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మరియు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లు అనంతపురం నగరంలోని గుత్తి రోడ్‌లో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను సంయుక్తంగాపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డంపింగ్ యార్డ్ ను మొత్తం క్లియర్ చేసి ఒక ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతపురం నగరంలో ఉన్నటు వంటి ఈ డంపింగ్ యార్డ్ లో ఎన్నో ఏళ్లుగా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దాదాపుగా 3,78,481 మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోవడం, దానిని క్లియర్ చేయటం కోసం రెండు ప్యాకేజీలుగా విభజించి టెండర్ కూడా రిలీజ్ చేసి అవార్డు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం చెత్త డిస్పోజల్స్ కూడా వేగంగా జరుగుతుందని, చెత్తను గతంలో అనుకున్నటువంటి తేదీకి పూర్తి చేయలేకపో యామని, ప్రస్తుతం 17.50 కోట్ల రూపాయలతో ప్రతిరోజు కూడా 170 మెట్రిక్ టన్నుల వేస్ట్ ను ప్రాసెస్ చేసేటటువంటి ప్లాంటును స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయబో తుందన్నారు. ఇందుకు నిధులు కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఏరోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేసే ప్లాంట్ ఏర్పాటు చేయుటకు అవసరమైన స్థలాన్ని ముందుగా ఇక్కడ క్లియర్ చేసి రాబోయే 15, 20 రోజుల్లో ఆగస్టు 15 వ తేదీ నాటికి ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైనటువంటి మొత్తం క్లియర్ చేసి ప్లాంట్ నిర్మాణ పనుల్ని ప్రారంభించడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా ప్రతిరోజు దాదాపు 150 మెట్రిక్ టన్నుల చెత్త ఏదైతే ప్రతిరోజు నగరం నుంచి వస్తుందో అది లెగసి వేస్ట్‌లో కలవకుండా ఉండటం కోసం వేరే ఒక ప్రదేశాన్ని కూడాగుర్తించడం జరిగిందన్నారు. అక్కడున్నటు వంటి పాత నిర్మాణాలను తొలగించి ప్రతిరోజు వచ్చినటువంటి చెత్తను వేసి ఈ లెగసీ వేస్ట్ అంతా కూడా జిగ్మ మరియు తరుణి ఈ రెండు ఏజెన్సీ ద్వారా చెత్త మొత్తం క్లియర్ చేయబో తున్నామన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అవసరమైన ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని క్లియర్ చేసి ప్లాంట్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కాగా వెనకవైపు ఉన్నటువంటి చెత్త ప్రాసెసింగ్ కూడా దాదాపు ప్రతిరోజు 4 వేల టన్నుల చెత్త ప్రాసెస్ చేసేటు వంటి యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్కడ మిగిలిన చెత్తను అక్టోబర్ 2,వ తేదీలోపల క్లియర్ చేయడానికి వీక్లీ టార్గెట్ పెట్టుకుని చెత్త మొత్తం క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. ఇకమీదట పనులు ఆలస్యంగా చేస్తే కాంట్రాక్టర్ ని టెర్మినేట్ చేయడమే కాక బ్లాక్ లిస్ట్ చేస్తామని కూడా ఏజెన్సీస్ ను హెచ్చరించడం జరిగింది. కాబట్టి ఏజెన్సీస్ వారు కూడా అటువంటి పరిస్థితి తెచ్చుకోకుండా వారం వారం ఇచ్చినటువంటి టార్గెట్ ను పూర్తి చేస్తామన్నారన్నారు. పొల్యూషన్ నివారణలో భాగంగా సిమెంట్ కంపెనీలు ఆర్.డి.ఎఫ్ రూల్స్ నూతన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ 2026 ప్రకారం ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇందుకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారితో కలిసి సమావేశాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో 17.50 కోట్ల రూపాయల వ్యయంతో ఏ రోజు చెత్త ఆరోజు ప్రాసెస్ చేసేటటువంటి ప్లాంట్ ను నిర్మించి డంపింగ్ యార్డ్ సమస్యలేకుండా అనంతపురం మున్సిపాలిటీని చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు అలాగే మా యువ నాయకుడు భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ సూచనల మేరకు అనంతనగరాన్ని చెత్తరహితనగరంగా తీర్చి దిద్దుతామ న్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లు డంపింగ్ యార్డ్ మొత్తం తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్ర మానికి ముందు నగరపాలక సంస్థ కార్యాలయంలో మునిసిపల్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులతో పట్టణంలో చేపట్టాల్సిన పారిశుధ్య కార్యక్రమాలపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లు పలు అంశాలపై దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ లు పర్వీన్ భాను, రవికుమార్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు. తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వైసిపి అధినేత జగన్ రెడ్డి ఆశీస్సులు పొందిన సుధాకర్ రెడ్డి, నీలకంఠారెడ్డి

**పుట్లూరు జులై 21 మనం న్యూస్ :** మండలంలో అనంతపురం జిల్లా యువజన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,, పుట్లూరు మండలం యువజనవిభాగఅధ్యక్షులు నీలకంఠారెడ్డి నీ,వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ఆశీస్సులను మంగళవారం పొందారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ఈ సందర్భంగా అంకితభావంతో పనిచేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించి ఆశీస్సులు అందించారు. మాజీ మంత్రి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్, యువ నాయకులు సాకే రుత్విక్ సాకే శైలజనాథ్ ఆధ్వరంలో జిల్లా యువజన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,, పుట్లూరు మండలయువజన విభాగ అధ్యక్షులు నీలకంఠారెడ్డి మంగళవారం మాజీ సీఎం జగన్ రెడ్డిని మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని వైసీపీ పరిస్థితిని జగన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. 29 ఎన్నికల్లో మన ప్రభుత్వమే వస్తుందని ధీమాగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని మాజీ సీఎం జగన్ రెడ్డి సూచించారు.





## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతర కృషి

– ఎపిటిఎప్ మండల శాఖ అధ్యక్షురాలు, బి అర్ శిరీష

**కుందుర్పి, జూలై 21 మనం న్యూస్ ;** ఉపాధ్యాయులు సమస్యలు పరోష్కారం కోసం నిరంతర కృషి చేస్తానని ఎపిటి యప్ మండలం అధ్యక్షురాలు బి,ఆర్, శిరీష అన్నారు. మంగళ వారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బెస్తరపల్లిలో యస్,జి, ఉపాధ్యాయు రాలుగా పనిచేయుచున్న బి అర్ శిరీషని కుందుర్పి ఎపిటి యప్, 1938 మండల శాఖ అధ్యక్షురాలి గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న విషయం విదితమే. అయితే ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు , వారి ఉపాధ్యాయబృందం పద్మావతి, వాణి నేత్రవతిలును ఘనంగా సన్మానించారు. మండల శాఖ అధ్యక్షురాలు గా మా పాఠశాల ఉపాధ్యాయలకు అవకాశం కల్పించిన ఎపిటి యప్ జోన్ జిల్లా రాష్ట్ర శాఖ నాయకులకు అభినందనలు తెలిపినారు. జిల్లా కేంద్రానికి మారు మూల ప్రాంతం అయిన బెస్తరపల్లి గ్రామం నుండి ఉమ్మడి రాష్ట్రశీలో ఎపిటి యప్ రాష్ట్ర , జిల్లా సంఘములో పనిచేసిన ఆర్, హనుమంతప్పని స్పూర్తిగా తీసుకోని ఆ సంఘ నిర్మాణం,అభివృద్ధి కొరకు ఉపాధ్యాయల సమస్యల పట్లనిరంతరం పోరాటం చేస్తాని శిరీష అన్నారు. అనంతపురం జిల్లా లోనే ఎక్కడ లేని విధంగా ఒక మహిళకు కుందుర్పి మండలం శాఖ అధ్యక్షు



రాలిగానాకుఅవకాశంకల్పించిన సీనియర్ ఉద్యమ నాయకులుబిసితిమ్మప్ప, బొమ్మయ్య రవికుమార్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినారు. జిల్లా రాష్ట్ర ఉద్యమాలు చురుకుగా పాల్గోని సమస్య కోసంపోరాటంచేస్తామనివారుతెలిపారు. ఉపాధ్యాయసమస్యల పరిష్కారం కొరకు 24/7 ఎల్లవేళలా ఆ సంఘము ముందు ఉంటుందని అన్నారు.

## స్కీం వర్కర్స్ అందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి : రెగ్యులర్ చేయాలి

**గార్లదిన్నె జూన్ 21 మనం న్యూస్ :** స్కీంవర్కర్స్‌కు పంచాయతీ కార్మికులకు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు నెలకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలని, స్కీం వర్కర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పంచా యతీ కార్మికులకు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల జూలై 30 31 న అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున



పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వై వెంకట్ నారాయణ మండల నాయకులు శంకర్ నాయక్ లీలమ్మ విజయలక్ష్మి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులుమాట్లాడుతూ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేసి, అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జూలై 30న అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి అన్ని శాఖల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సీఈఓ రామప్ప



**కంబదూరు జులై 21 మనంన్యూస్ :** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో రాణించాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఝాన్సీ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం సీఈవో రామప్ప తెలిపాడు. స్థానిక ఆర్డిటి స్కూల్ నందు మంగళవారం ఝాన్సీ పరస్పర సహాయక సహకార పొదుపు సంగం ఒకటవ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఈఓ రామప్ప తో పాటు రామగిరి మదర్ థెరిసా మహిళా సంఘం డైరెక్టర్లు శ్రీదేవి, రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని,మహిళాసంఘాలు పరస్పరసహకారంతో కుటుంబాల అభివృద్ధి తో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఝాన్సీ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలగురించి, వారిఆర్థికలావాదేవీలు గురించిఅడిగి తెలుసు కున్నారు. సొసైటీ చేపట్టిన సామాజిక కార్యక్రమాలు, నిర్వహించిన ఆర్థిక లావాదేవీలు గురించి, రాబోయే రోజులలో సొసైటీ చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గురించి పాలకవర్గ సభ్యులు అలివేలమ్మ, లలితమ్మ,గంగమ్మ డైరెక్టర్లుకృపమ్మరోజమ్మ , మహాలక్ష్మి, శ్రావణి, నాగమ్మ,గంగమ్మలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఇందిరమ్మ తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వందమంది మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కంబళికి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలి

**- గొంగడి... కురుమ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక..**
**- కంబళి ఒక వస్త్రం కాదు... మన నాగరికతకు నిలువెత్తు సాక్ష్యం**
**- కురుమల శ్రమ, సంస్కృతి, స్వావలంబనకు గొంగడి చిరునామా**
**- గిట్టుబాటు ధర కల్పించి కంబళి పరిశ్రమను ప్రోత్సహించాలంటున్న కురుబ సంఘాలు**




**గోరంట్ల జూలై 21 మనం న్యూస్:** గొంగడి (కంబళి) కేవలం ఒక వస్త్రం కాదు... అది కురుమ జాతి చరిత్ర, సంస్కృతి, శ్రమ, స్వాభిమానం, స్వావలంబనకు సజీవ చిహ్నం. శతాబ్దాలుగా గొర్రెల పెంపకాన్ని జీవనాధారంగా చేసుకున్న కురుమలు, గొర్రెల ఉన్నితో చేతివృత్తి నైపుణ్యంతో గొంగడిని తయారు చేస్తూ భారతీయ గ్రామీణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు. ప్రకృతి సిద్ధమైన గొర్రెల ఉన్నిని శుభ్రపరిచి, నూలుగా మార్చి, చేతి మగ్గంపై నేసే గొంగడి ఒకప్పుడు ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేది. చలి, వర్షం, గాలి నుంచి రక్షణ కల్పించడమే కాకుండా రైతు, గొర్రెల కాపరి, యాత్రికుడికి నమ్మకమైన తోడుగా నిలిచేది. అయితే ఆధునిక జీవనశైలిలో కంబళి తయారీ వృత్తి కనుమరుగవుతున్న పరిస్థితి నెలకొంది. తరతరాలుగా కొనసాగిన ఈ హస్తకళకు గిట్టుబాటు ధర లేకపోవడంతో యువత కులవృత్తిని వదిలి వలస బాట పడుతున్నారని కురుబ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కంబళి నేసే కళాకారులను ప్రత్యేకంగా గుర్తించి, గిట్టుబాటు ధర, మార్కెటింగ్, ఎగుమతి అవకాశాలు కల్పించడంతో పాటు చేనేత, హస్తకళల తరహాలో గొంగడి పరిశ్రమకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని కోరుతున్నారు. దీంతో గ్రామీణ ఉపాధి పెరగడమే కాకుండా కురుమల సంప్రదాయ వృత్తి సజీవంగా నిలుస్తుందని అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేనేత శాఖకు మహిళా మంత్రి కురుబల ఆడబిడ్డ సవితమ్మ బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, కంబళి తయారీ కళాకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, గొంగడికి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని కురుబ కులస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# 12 ఏళ్లుగా తక్కువ వేతనంతో సేవలు..

**- ఎంపీఈఓల సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతి**
**- సమాన పనికి సమాన వేతనం రూ.35 వేలు ఇవ్వాలని డిమాండ్**
**- నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**
**- ఉద్యోగ భద్రత, ఈహెచ్ఎస్, బీమా, చైల్డ్ కేర్ లీవ్స్ కల్పించాలని కోరిన ఎంపీఈఓలు**



**పుట్టపర్తి, జూలై 21 మనంన్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీఈఓల సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట మంగళవారం ఎంపీఈఓలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కేవలం రూ.12,000 వేతనం, రూ.3,000 ఇన్సెంటివ్‌తో విధులు నిర్వహిస్తున్న తమకు సమాన పనికి సమాన వేతనం కింద నెలకు రూ.35,000 వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు నాన్-శాంక్షన్ పోస్టులను శాంక్షన్ పోస్టులుగా మార్చాలని కోరారు. ఉద్యోగులకు ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లీవ్స్ వంటి సంక్షేమ సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గత నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎంపీఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ చెన్న నాయక్, గౌరవ అధ్యక్షుడు జాఫర్, శామీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గంగరాజు, రాజేష్, రామ్మోహన్ రెడ్డి, ఎ. నాగరాజు, జిల్లాలోని ఎంపీఈఓలు, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఈఎస్ వెంకటేష్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పి. వినోద్ కుమార్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# కర్మ, భక్తి, జ్ఞానాల అతీత సత్యం... విశ్వప్రేమ - సహజ జీవనం

**- ప్రముఖ పర్యావరణవేత్త, రాజయోగి భాస్కర్ నాయుడు**

కొత్తచెరువు జూలై 21 మనం న్యూస్ : మానవ జీవిత పరమార్థం ఏమిటి? అనే ప్రశ్నకు భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయం మూడు ప్రధాన మార్గాలను సూచించింది. అవి కర్మ యోగం, భక్తి యోగం, జ్ఞాన యోగం. అయితే ఈ మూడు మార్గాలు వేర్వేరు గమ్యాలు కావని, వాటన్నింటి పరమగమ్యం "విశ్వప్రేమ -- సహజ జీవనం" అని ప్రముఖ పర్యావరణవేత్త, రాజయోగి భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. కర్మ, భక్తి, జ్ఞానాలు మూడు వేర్వేరు నదులైతే, వాటన్నింటినీ తనలో కలుపుకునే మహా సముద్రమే సృష్టితో అనుసంధానమై, సర్వజీవులలో పరమాత్మను దర్శిస్తూ జీవించడం. అదే మానవ జీవితానికి అంతిమ సత్యమని ఆయన వివరించారు.



**కర్మ యోగం -- ప్రకృతి సంరక్షణే శ్రేష్ఠమైన కర్మ**

మనం చేసే ప్రతి కర్మకు ఒక ప్రతిఫలం ఉంటుందని రాజయోగం చెబుతుంది. ప్రకృతికి మనం ఏమి ఇస్తామో అదే మనకు తిరిగి లభిస్తుంది. నిస్వార్థంగా మొక్కలు నాటడం, నీటిని వృథా చేయకుండా కాపాడటం, పర్యావరణాన్ని కలుషితం కాకుండా సంరక్షించడం వంటి ప్రతి చర్య నిజమైన నిష్కామ కర్మ అని తెలిపారు. సమాజానికి, ప్రకృతికి మేలు చేసే ప్రతి పని భగవంతునికి చేసే పూజతో సమానమని చెప్పారు. భక్తి అంటే కేవలం ఆలయంలో పూజలు చేయడం మాత్రమే కాదని, చెట్లు, జంతువులు, పక్షులు, తోటి మానవులు సహా ప్రతి జీవిలో దైవాన్ని దర్శించి ప్రేమించడం నిజమైన భక్తి అని ఆయన తెలిపారు. ప్రకృతిని ప్రేమించడమే ఈశ్వరుడిని ప్రేమించడం అని వివరించారు. రాజయోగ సాధన ద్వారా మనిషి తాను కేవలం శరీరం కాదని, ఆత్మ అని తెలుసుకుంటాడు. అదే సమయంలో ప్రకృతికి వేరైనవాడు కాదని, ప్రకృతిలో ఒక భాగమేనని గ్రహిస్తాడు. గాలి, నీరు, నేల, అగ్ని, ఆకాశం అనే పంచభూతాలే మన ఉనికికి ఆధారం. ఈ సత్యాన్ని తెలుసుకుని స్వార్థాన్ని విడిచిపెట్టడమే నిజమైన జ్ఞానమని, కర్మ, భక్తి, జ్ఞానం ఈ మూడు మార్గాల సారాంశాన్ని నిత్యజీవితంలో ఆచరించడమే నిజమైన ఆధ్యాత్మికత అని ఆయన పేర్కొన్నారు. సహజమైన జీవనం, అవసరాలకు తగ్గట్టుగా వినియోగం, ప్రతిరోజూ ధ్యానం ద్వారా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం, ప్రకృతి సంపదను భావితరాలకు పరిరక్షించడం ప్రతి మనిషి ధర్మమని సూచించారు. కర్మ నీకు మార్గాన్ని చూపిస్తుంది... భక్తి నీ హృదయాన్ని పవిత్రం చేస్తుంది... జ్ఞానం నీకు వెలుగునిస్తుంది... కానీ ఈ మూడింటి ద్వారా కలిగే విశ్వప్రేమ మాత్రమే నిన్ను సృష్టితో ఏకం చేస్తుంది. ప్రకృతిని ప్రేమించండి... సర్వజీవులను కరుణించండి... ప్రశాంతమైన రాజయోగిలా జీవించండి.



# సీడ్ బాల్స్‌తో అటవీ సంపద అభివృద్ధి

**-పుట్టపర్తి మండల అటవీ ప్రాంతంలో విత్తనాల చల్లే కార్యక్రమం**

**-అడవుల పచ్చదనం, వన్యప్రాణుల సంరక్షణకు కీలక అడుగు**

**పుట్టపర్తి, జూలై 21 మనం న్యూస్:** సీడ్ బాల్స్ చల్లడం ద్వారా అటవీ ప్రాంతాల్లో వృక్ష సంపద పెరిగి, వన్యప్రాణులు, పక్షులకు ఆహారం, ఆశ్రయం లభించే అవకాశాలు మెరుగుపడతాయని బుక్కపట్నం రేంజ్ అటవీ అధికారులు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా అటవీ అధికారి చక్రపాణి ఆదేశాల మేరకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం పుట్టపర్తి మండలంలోని గంగిరెడ్డిపల్లి, కొండకమర్ల అటవీ ప్రాంతాల్లో సీడ్ బాల్స్ తయారీ, చల్లే కార్యక్రమాన్ని నిర్వహించారు. రావి, మర్రి, జువ్వి, తుమ్మ, నారేప వంటి వివిధ రకాల విత్తనాలను మట్టి ఉండల రూపంలో తయారు చేసి అడవుల్లో చల్లారు. అటవీ ప్రాంతాల్లో ఈ విత్తనాలు మొలకెత్తి పచ్చదనం పెరగడంతో పాటు, రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచే లక్ష్య సాధనకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అధికారులు తెలిపారు. అలాగే అడవి జంతువుల ఆవాసాలు విస్తరించి, వాటికి అవసరమైన ఆహారం సహజంగా లభించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రనాయక్, సీబీఓలు రామకృష్ణ, గిరీష్, గంగిరెడ్డిపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# యూరియాను ప్రభుత్వం సరఫరా చేయాలి

**కదిరి జూలై 21 మనం న్యూస్:** వ్యవసాయ సీజన్లో రైతులకు కొర త లేకుండా ప్రభుత్వం యూరియ సరఫరా పెంచాలిని కోరుతూ కదిరి ఆర్డిఓ ఏ కళావతి కు భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఐ కదిరి డివిజన్ సమితి ఆధ్వర్యంలో మంగళవారంవినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో ప్రస్తుతం యూరియా ఎరువుల కొరత తీవ్రంగా ఉందనీ. వరి, వేరుశెనగ, కూరగాయలు, ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు యూరియా కోసం ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కొంతమంది రైతులు ఖాళీ చేతులతో తిరిగి వెళ్లాల్సి వస్తుండటం ఆందోళన కలిగించే విషయమని, రైతులకు అవసరమైన సమయంలో యూరియాను అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం, వ్యవసాయ శాఖ విఫలమయ్యాయి. కొందరు వ్యాపారులు యూరియాను ఇతర ఉత్పత్తులతో కలిపి విక్రయించడం, అధిక ధరలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్నాయనీ. సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మధు నాయక్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర, సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి హాసన్, బి కే ఎం యు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి రమణ, తలుపుల మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, సిద్దయ్య, ఎ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు అశోక్, నాయకులు రామచంద్ర, హనుమంతు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గోరంట్ల ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షుడిగా జి. రఘునాథరెడ్డి.. ఐకమత్యంతో ముందుకు సాగాలని సభ్యుల తీర్మానం**

**గోరంట్ల జూలై 21 మనం న్యూస్ :** గోరంట్ల ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్స్ షాపుల యాజమాన్యం సమావేశమై నూతన అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. గౌరవ అధ్యక్షుడిగా పాటూరి శంకర్‌రెడ్డి, గౌరవ ఉపాధ్యక్షుడిగా షర్ఫుద్దీన్, మండల అసోసియేషన్ అధ్యక్షుడిగా జి. రఘునాథరెడ్డి, ఉపాధ్యక్షుడిగా అక్బర్, కార్యదర్శిగా సయ్యద్ జహీర్, సంయుక్త కార్యదర్శిగా కిరణ్ ప్రతాప్, ఖజాంచిగా ఎస్. మొహమ్మద్ యూనిస్‌ను ఎన్నుకున్నారు. ఈసీ సభ్యులుగా ఫరూక్, ఇక్బాల్, బాబాఖాన్, సోమశేఖర్, మునాఫ్‌లను ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సమావేశంలో అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో అసోసియేషన్ కార్యక్రమాలను ఐకమత్యంతో నిర్వహిస్తూ వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.





# ఎంపీఈఓల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలి



**కళ్యాణదుర్గం టౌన్ జూలై 21 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం డివిజన్‌లో ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ సభ్యులు ఎంపీఈఓల (వీజూం) నిరసన కార్యక్రమంలో పాల్గొని వారి న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీఈఓలు తమ ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. వేతనాల పెంపు, శాశ్వత ఉద్యోగ రక్షణ, నాన్-సాంక్షన్ పోస్టులను సాంక్షన్ పోస్టులుగా మార్చడం, ఈహెచ్ఎస్ (జుసూ) ద్వారా ఆరోగ్య కార్డుల మంజూరు, ప్రమాద బీమా సౌకర్యం, మహిళా ఉద్యోగులకు శిశు సంరక్షణ సెలవులు (చైల్డ్ కేర్ లీవ్) కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ కళ్యాణదుర్గం తాలూకా యూనిట్ ప్రధాన కార్యదర్శి ఎన్. రాకేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ గంగరాజు, కంబదూరు తాలూకా యూనిట్ కార్యదర్శి చల్లా కిషోర్ చౌదరి, ఉపాధ్యక్షుడు జాన్సన్, సభ్యులు వీరశేఖర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సంఘటిత పోరాటమే మార్గమని సంఘ నాయకులు పేర్కొన్నారు.

# అమరావతి ఛాంపియన్స్ క్రీడా పోటీలు ప్రారంభం



**కళ్యాణదుర్గం టౌన్ జులై 21 మనం న్యూస్** క్రీడాకారులతో కలిసి వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడి ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం నియోజక వర్గంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు అమరావతి ఛాంపియన్స్ నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. పట్టణంలోని కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే క్రీడాకారులతో వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతంలో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని, వారికి అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందిస్తూ, చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. తాను గత 20 ఏళ్లుగా విద్యార్థులకు అండగా నిలుస్తున్నానని, ఊపిరి ఉన్నంత వరకు వారికి అన్ని విధాలా సహకరిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి ఎస్సార్సీ ట్రస్ట్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్‌కు రూ.2 లక్షల విరాళం అందజేస్తానని ప్రకటించారు. పాలవాయి పాఠశాలను మరింత అభివృద్ధి చేసి, అక్కడ హాస్టల్ నిర్మించి విద్యా నిలయంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-జూలై 30న కలెక్టరేట్ ఎదుట రాష్ట్రవ్యాప్త ధర్నా**

**-బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ డిమాండ్**

**పుట్టపర్తి, జూలై 21 మనం న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలని, 132, 142 జీవోలను అమలు చేయాలని ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకులు తెలిపారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో అనేక గ్రామపంచాయతీల కార్మికులకు నెలల తరబడి వేతనాలు బకాయి ఉన్నాయని, జీతాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు జిల్లా యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, ఈపీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, దహన సంస్కారాలకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుని కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పెడబల్లి బాబా, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు, జిల్లా కోశాధికారి ఎన్. లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ పాల్గొన్నారు.



# మనం ఎఫెక్ట్.. ప్రజా సమస్యపై 'మనం' కథనానికి మెరుపు స్పందన..

**- కథనం ప్రచురితమైన గంటల్లోనే కదిలిన పంచాయతీ యంత్రాంగం**

**- ఎయిర్టెల్ టవర్ ప్రాంతంలో డ్రైనేజీ శుభ్రపరిచిన పారిశుద్ధ్య సిబ్బంది**

**- మంత్రి సవితమ్మ దృష్టికి సమస్య.. శాశ్వత రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటుకు హామీ**

**- ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన 'మనం' దినపత్రికకు స్థానికుల అభినందనలు**


ఎయిర్టెల్ ఏరియా వీధుల్లో అడుగడుగునా



**గోరంట్ల, జూలై 21 మనం న్యూస్:** ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తున్న 'మనం' దినపత్రిక ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం మెరుపు వేగంతో స్పందించింది. "గోరంట్ల ఎయిర్టెల్ ఏరియా వీధుల్లో అడుగడుగునా మురుగు" శీర్షికతో సోమవారం ప్రచురితమైన ప్రత్యేక కథనం జిల్లా స్థాయిలో చర్చనీయాంశంగా మారడంతో గోరంట్ల మేజర్ పంచాయతీ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. గోరంట్ల మేజర్ పంచాయితీ ఈవో గురుమూర్తి, టౌన్ కమిటీ సభ్యులతో కలిసి ఎయిర్టెల్ టవర్ ప్రాంతాన్ని సందర్శించి మురుగు సమస్యను పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందితో డ్రైనేజీ కాలువలను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయించి మురుగు నీటి నిల్వలను తొలగించారు. సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా గమనించిన అధికారులు ఈ అంశాన్ని రాష్ట్ర మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లగా, మురుగు పారుతున్న ప్రాంతంలోశాశ్వత డ్రైనేజీ వ్యవస్థతో పాటు రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకొచ్చిన 'మనం' దినపత్రికకు, అలాగే వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన పంచాయతీ ఈవో గురుమూర్తి, టౌన్ కమిటీ సభ్యులకు స్థానిక ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే కందికుంట లక్ష్యం

**- టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్..**

**- సిమెంట్ రోడ్డు కు టిడిపి నాయకులభూమి పూజ**

**20వ వార్డు రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే కందికుంట**



**కదిరి రూరల్ జూలై 21 మనం న్యూస్:** కదిరి నియోజకవర్గం లోని ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లక్ష్యం అని టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు. మంగళవారం కదిరి పట్టణంలోని 20వ వార్డులో సిమెంట్ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అధ్వానంగా ఉన్న రహదారి కారణంగా స్థానిక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ. ఈ మార్గంలో ఎస్టీ హాస్టల్, ప్రభుత్వ పాఠశాల, ఫంక్షన్ హాల్ ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది ఈ రహదారిని ఉపయోగిస్తున్నారన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ సమస్యను పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ దృష్టికి తేవడంతో ఈ విషయం ఎమ్మెల్యే కు తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే సిమెంట్ రోడ్డు పనుల విషయం అధికారులకు తెలియజేసి వెంటనే ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చొరవతో ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మా సమస్యను గుర్తించి పరిష్కరించిన ఎమ్మెల్యే కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోడ్డు పూర్తయితే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ప్రజలందరికీ ఎంతో ఉపశమనం కలుగుతుందనీ స్థానికులు తెలిపారు. కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ, మేము విమర్శల రాజకీయాలు చేయము అభివృద్ధే మా లక్ష్యం. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలకు ఉపయోగపడే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. కదిరి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో పనిచేస్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ముద్దంశెట్టి శివశంకర్, మోపురిశెట్టి చంద్రశేఖర్, నటేష్, మస్తాన్, రఘునాథ్ రెడ్డి, దంకన ఆచారి, నాగ, టోపీ రమణ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన భాగవత సప్తాహ శ్రవణ యజ్ఞం

**నార్పల జులై 21 మనం న్యూస్ :** నార్పలలోని తిక్కస్వామి ఆశ్రమంలో గత వారం రోజులుగా నిర్వహించిన భాగవత సప్తహ శ్రవణ యజ్ఞం మంగళవారం రోజున ముగిసింది. ఈ కార్యక్రమానికి వైసీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి హాజరై భక్తజనులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తి మార్గముతోనే భగవంతుని సన్నిధానానికి చేరగలమని తెలిపారు. భాగవత సప్తాహ యజ్ఞము ద్వారా జనులందు భక్తి భావం పెంపుదలకు కృషి అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు నార్పల సత్యనారాయణ రెడ్డికి ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదానం చేశారు నిర్వాహకులు. కార్యక్రమంలో గవ్వల సుబ్బయ్య, ప్రతాప్ చౌదరి ఇతర నిర్వాహకులు పాల్గొన్నారు.



# గోరంట్ల పంచాయతీ కార్యదర్శి సంజయ్ నాయక్‌కు ఘన వీడ్కోలు

**-సంజయ్ నాయక్ సేవలకు ప్రశంసలు.. శాలువాతో సన్మానించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది**



**గోరంట్ల, జూలై 21 మనం న్యూస్:** గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సంజయ్ నాయక్ ను మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ కమలాభాయ్, టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, గోరంట్ల టౌన్ కమిటీ సభ్యులు నాగేనాయక్, గిరిధర్ గౌడ్, బీరే వేణు, కూరమాల జయరాం, అజ్మతుల్లా, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షుడు బెల్లలచెరువు చంద్ర, పంచాయతీ కార్యదర్శులు గురుస్వామి, చింతా రామచంద్రారెడ్డి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు సంజయ్ నాయక్ నిబద్ధతతో పనిచేసి ప్రజలకు మంచి సేవలందించారని కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## గుంతపల్లిలో నీటి ఎద్దడి నివారణ

### -మంత్రి సవితమ్మ ఆదేశాలతో తక్షణమే బోరు మరమ్మతు
### -తాగునీటి సమస్యకు చెక్.. గ్రామ ప్రజల కృతజ్ఞతలు

**గోరంట్ల, జూలై 21 మనం న్యూస్**

గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గుంతపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా తాగునీటి కొరత నెలకొని గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బోరు మరమ్మతుల కారణంగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు నీటి కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ విషయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి బోరుకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. అధికారుల తక్షణ స్పందనతో బోరు మరమ్మతు పూర్తై గ్రామంలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడింది. దీంతో నాలుగు రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. సమస్యను వెంటనే పరిష్కరించిన మంత్రి సవితమ్మకు గుంతపల్లి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గొల్ల మహేష్, జయశంకర్ రెడ్డి, గొల్ల శంకర్, జి. భాస్కర్, వెంకటేష్, మంగళ చంద్రశేఖర్, బలిజ రామచంద్ర, కేబీ శంకరప్ప, చెరువు రామిరెడ్డి, వై. సుధాకర్, ఎన్. శ్రీనివాసులుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చిన్నారి విహాన్ జన్మదిన వేడుకలు



### వృద్ధులు రోగుల కు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

**కళ్యాణదుర్గం జులై 21 (మనంన్యూస్) :** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన పాత్రికేయుడు ధనుంజయ స్రవంతి.( వనజ) ముద్దుల తనయుడు నిహాన్ మొదటి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 1 .గంట కు ప్రభుత్వ ఆసుపత్రి నందు వృద్ధులు రోగులు స్టాఫ్ కు స్థానికులకు రుచికరమైన భోజనం తీపి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారి విహాన్ ను వారు ఆప్యాయతగా ముద్దులాడి జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున తెలిపారు.

## తేనేటి విందులో మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు

### - కోరేవాండ్లపల్లిలో ఉషశ్రీ చరణ్ దంపతులు ఘన స్వాగతం.. గజమాలతో సన్మానం.. బాణాసంచాతో ఆతిథ్యం
### -స్థానిక నాయకులతో కలిసి విందులో పాల్గొన్న ఉషశ్రీ దంపతులు

**గోరంట్ల, జూలై 21 మనం న్యూస్:** గోరంట్ల మండలంలోని మలసముద్రం పంచాయతీ కోరేవాండ్లపల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు ఆనంద్ యాదవ్ ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులు, కార్య కర్తలతో ఆత్మీయంగా మమేకమ య్యారు. గ్రామానికి చేరుకున్న ఉషశ్రీ చరణ్ దంపతులకు ఆనంద్ యాదవ్ గజమాలతో ఘన సన్మానం చేసి, బాణాసంచా పేల్చి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన తేనేటి విందులో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరేవాండ్లపల్లి రమణారెడ్డి, మండల కన్వీనర్ వెంకటేష్, బాబు రెడ్డి, రాజారెడ్డి, రాణా ప్రతాప్ సింగ్, మాజీ సర్పంచ్ అంజి, జీనం వాండ్లపల్లి సాయి, శ్రీనివాసులు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుళ్లాయిస్వామి హుండీ ద్వారా భారీ ఆదాయం



**నార్పల జూలై 21 మనం న్యూస్ :** మండలం పరిధిలోని గూగూడు గ్రామంలో నెలకొన్న కుళ్లాయి స్వామి హుండీని దైవదాయ శాఖ అధికారులు, ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు మంగళవారం లెక్కించారు. కుల్లాయి స్వామి హుండీ ద్వారా 40 లక్షల, 33 వేల, 355 రూపాయల ఆదాయం వచ్చింది. ఐదు గ్రాముల బంగారం వచ్చినట్టు అధికారులు తెలిపారు. గత ఏడాది 31 లక్షల, 34 వేల, 21 వచ్చినట్టు ఆలయ ఈవో శోభ, ఆలయ కమిటీ చైర్మన్ రోస్ అన్న గారి నాగార్జున తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యురాలు పొన్నతోట వనజాక్షి, జంగం అయ్యప్ప, గ్రామ పెద్దలు షేక్ జాఫర్ వలి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ తలారి రాజన్న, నాగలింగం, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## 24న జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్

### -నిమిషాల వారీ షెడ్యూల్‌తో విజయవంతంగా నిర్వహించాలి
### -అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశాలు

**పుట్టపర్తి, జూలై 21 మనం న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 24న నిర్వహించనున్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ ను అత్యంత వైభవంగా, ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి ఎంఈఓలు, ఎంపీడీఓలు, మండల స్పెషల్ అధికారులు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ప్రభుత్వం రూపొందించిన మినిట్-టు-మినిట్ షెడ్యూల్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.





తల్లిదండ్రులకు స్వాగతం, విద్యార్థుల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు పై ముఖాముఖి చర్చలు, ఎల్ ఈ ఏ పి, దీక్ష యాప్‌ల హెల్ప్‌డెస్క్‌లు, సైన్స్ ప్రాజెక్టులు, ఆర్ట్, క్రాఫ్ట్ ప్రదర్శనలు, తల్లిదండ్రుల కోసం ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో "తల్లికి వందనం", తల్లుల పాదపూజ, టాపర్ విద్యార్థి ప్రసంగం, దాతల యాప్ ప్రారంభం, ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ, విద్యార్థులతో ప్రశ్నోత్తరాలు నిర్వహించనున్నారు. అనంతరం హాజరైన అందరికీ ప్రత్యేక గుడ్డు కూర, చిక్కీతో కూడిన "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం" వడ్డించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మెగా పీటీఎంను అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - ఎస్‌డీజీఎస్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**హిందూపురం (మనం న్యూస్) జూలై 21.** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్‌డీజీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య అన్నారు. భారతీయ విశ్వవిద్యాలయాల ఆదేశాల మేరకు జూలై 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు నిర్వహిస్తున్న జాతీయ విద్యార్థి పర్యావరణ ప్రచార--విస్తరణ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. కళాశాల పూర్వ విద్యార్థి గణేష్ మొక్కలను విరాళంగా అందించగా, ఆయన చేతుల మీదుగా మొక్కలు నాటడం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతోనే భూతాపాన్ని తగ్గించి జీవ వైవిధ్యాన్ని కాపాడగలమన్నారు. భావితరాలకు ఆకుపచ్చని ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ సమన్వయకర్త బి. రాజన్న, కామర్స్ అధ్యాపకురాలు కళ్యాణి, ఆంగ్ల అధ్యాపకుడు కావలి శ్రీనివాసులు, హిందీ అధ్యాపకురాలు ఆశాబీతో పాటు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన పామిడి వైఎస్ఆర్సీపీ నాయకులు

**పామిడి జులై 21 మనంన్యూస్:** స్థానిక మండల పరిధిలోనీ వైఎస్ఆర్సీపీ నాయకులు కొందరు తాడేపల్లిలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. పామిడి టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, అనంతపురం జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, పామిడి,సూరి వాల్మీకి, పట్టణ ఉపాధ్యక్షులు, తుల్లా భాయ్, సల్లుద్దీన్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్, ఎర్ర గౌస్,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మీసాల రామచంద్ర వాల్మీకి, డీలర్ రమణ వాల్మీకి, 13వ వార్డు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి, విభూది కాశీం, పామిడి వైఎస్ఆర్సిపి స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్, జిలాన్, హరి మహారాజ్, సోషల్ మీడియా, ఉదయ్, వెంకటేష్ అలియాస్ కప్ప, వెంకీ, వైయస్సార్ కార్యకర్తలు, పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.





## హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్..

### - కత్తి స్వాధీనం, రిమాండ్‌కు తరలింపు... పట్టణ సీఐ వెంకటేశ్వర్లు

**కదిరి రూరల్ జూలై 21 మనం న్యూస్:** పట్టణంలో హత్యాయత్నం చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు కదిరి టౌన్ కు చెందిన కడప పటాన్ ఇంతియాజ్, స్థానిక ఎంఆర్వో కార్యాలయం సమీపంలో జిరాక్స్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడనీ. ఈనెల 17వ తేదీ రాత్రి సుమారు 9:00 గంటల సమయంలో, ఇంతియాజ్ తన స్నేహితులతో కలిసి కదిరి రైల్వే స్టేషన్ సమీపంలోని దేవళం ఉట్టి వద్ద కూర్చొని మాట్లాడుకుంటూ ఉండగా, గాంధీనగర్‌కు చెందిన షేక్ ముజాహిద్ ఏ ముజ్జు అతని స్నేహితుడు గాలివీడు మండలం, వెలిగల్లు గ్రామ నివాసి, షేక్ ఆదిల్ అక్కడికి వచ్చి వారి సమీపంలో కూర్చొని బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం ప్రారంభించారన్నారు. దీనిని గమనించిన ఇంతియాజ్, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించవద్దని వారిని మందలించగా, నిందితులు ఇంతియాజ్ తొ గొడవ పడుతూ వాగ్వాదానికి దిగారనీ. ఈ క్రమంలో షేక్ ఆదిల్ ఇంతియాజ్ ను పట్టుకోగా, షేక్ ముజాహిద్ ఏ ముజ్జు తన వద్ద ఉన్న కత్తితో ఇంతియాజ్ మెడ భాగంలో పొడిచి హత్య చేయడానికి ప్రయత్నించాడన్నారు. తీవ్రంగా గాయపడిన ఇంతియాజ్ ను కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కి తరలించి చికిత్స అందించారనీ. అనంతరం బాధితుడు చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందనీ. దర్యాప్తులో భాగంగా, మంగళవారం ఉదయం సుమారు 10: 30 గంటలకు, నిందితులు షేక్ ముజాహిద్ ఏ ముజ్జు షేక్ ఆదిల్ జైనుల్లా లను కదిరి--మదనపల్లి రోడ్డులోని కౌలేపల్లి రైల్వే గేట్ సమీపంలో కదిరి టౌన్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది తో వెళ్లి అరెస్ట్ చేశామన్నారు. నిందితుల నుండి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసుకుని, ఇద్దరు నిందితులను కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లుఆయన తెలిపారు. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గొడవలకు దిగడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. అంతే కాకుండా ఇలాంటి తీవ్ర నేరాలకు పాల్పడిన వారిపై రౌడీ షీట్ లు ఓపెన్ చేసి వారి పై నిఘా ఉంచడం , తరుచూ నేరాలు చేసే వారి పై పి డి యాక్ట్ అమలు చేయుటకు జిల్లా కలెక్టర్ కు తగిన రిపోర్ట్ పంపడం జరుగుతుందని పట్టణ సి ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వెంకటేశ్వర్లు తోపాటు ఎస్సై బాబ్జాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎనుములపల్లి వార్డు సచివాలయం ఆకస్మికంగా తనిఖీ

**-జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**
**-ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియపై సమీక్ష**
**-బీఎల్ఓ యాప్‌లో అనోమలీస్ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశం**



**పుట్టపర్తి, జూలై 21 మనం న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణ పరిధిలోని ఎనుములపల్లి వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ నంబర్ 105 బీఎల్ఓ పి. అనిత, 99 బీఎల్ఓ శివశంకర్ రెడ్డి, 98 బీఎల్ఓ బి. రమాదేవిలతో కలెక్టర్ మాట్లాడి డిజిటలైజేషన్ పురోగతి, ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా, బీఎల్ఓ యాప్‌లో కనిపించే అనోమలీస్‌ను నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని సూచించారు.అనంతరం బీఎల్ఓ యాప్‌లో అనోమలీస్ పరిష్కార విధానాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్‌డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, స్థానిక ఎన్నికల విభాగం సిబ్బంది, వార్డు సచివాలయ ఉద్యోగులు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# రైతుల ఆవేదన ఈ కూటమి ప్రభుత్వానికి కనపడలేదా

**– రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి బొమ్మన శ్రీరాంరెడ్డి**



**శింగనమల జులై 21 మనం న్యూస్ :** స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున హంద్రీనీవా రెండవ దశ కాలువ పనులను పరిశీలనకై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడేరు మండలం చోళ సముద్రం గ్రామం దగ్గర హంద్రీనీవా రెండవ దశ కాలువ పనులను నాసిరకంగా, మీరు చేసిన దోపిడీని తప్పు మీ కూటమి ప్రభుత్వం పైన మాకు ఎటువంటి కక్షలు లేవు అన్నారు. అధికారంలో మీరు ఉన్నప్పుడు మేము ప్రతిపక్షం కాబట్టి మీ తప్పులను ఎత్తిచూపటమే మా పని రాయలసీమలో అత్యంత తక్కువగా వర్షం కురిసే ప్రాంతం ఇది కేవలం కుప్పం కు నీరు తీసుకువెళ్లాలని తప్ప కరువు పీడిత ప్రాంతాలను మోసం చేసి నీరు తీసుకుపోతున్నారు అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పీఏబీఆర్ డ్యామ్ కు అదనంగా 10.టీఎంసీల నీరును విడుదల చేయించారన్నారు. జీడిపల్లి రిజర్వా మొదటి దశలోనే హంద్రీనీవా కాలువ నిర్మించి నీరువిడుదల చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయాయంలో 6000 క్యూసెక్కుల నీరు సామర్థ్యాన్ని ఇస్తే మీరు కేవలం 3850 క్యూసెక్కుల చేశారన్నారు. వైయస్ జగన్ హాయంలో రైతులకు ఉచిత విద్యుత్, ఉచిత ఇన్సూరెన్స్, ఇచ్చారన్నారు. మీ కూటమి ప్రభుత్వంలో రైతులకు ఉచిత కరెంటు ఇవ్వక, పంటల ఇన్సూరెన్స్ కూడా రైతులే కట్టుకోవాలని ప్రచారం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో అనంతపురం జిల్లా రైతులు అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకుంటారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల పట్ల వివక్షలు విడిచి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దిద్దుకుంట భాస్కర్ రెడ్డి. అబ్దుల్లా. అలీ భాష. మంత్రి వీరాంజనేయులు. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్‌ను వేగవంతం చేయాలి

**: ఎంపీడీవో రామకృష్ణ**



**గాండ్లపెంట జులై 21 మనంన్యూస్:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల వ్యాప్తంగా పనిచేస్తున్న బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ నరసింహులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. ప్రతి ఇంటిని తప్ప నిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించాలని, ఎన్యూమరేషన్ ఫారాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. అవసరమైతే ఆశా వర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు, యానిమేటర్ల సేవలను వినియోగించుకుని పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి బీఎల్‌వో తన పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించుకుంటూ లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు ఎస్ఐ ఆర్ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించి, వారి సహకారంతో ఎన్యూ మరేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, ఆర్ఐ జాఫర్, ఆనంద్, అక్రమ్, బాబాజాన్, రమేష్, మండలంలోని బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హత్య చేసిన వారికి నో రిమాండ్

**– ఆవేదన వ్యక్తం చేసిన మృతుడు సునీల్ తల్లిదండ్రులు.**

**పరిగి (మనం న్యూస్) జులై 21:** కొద్ది నెలల క్రితం పరిగి కేంద్రానికి చెందిన వద్దే సునీల్ అనే యువకుడిని ఇంటి నుంచి తీసుకెళ్లి దారుణంగా హత్య చేసి, అనంతరం చెట్టుకు ఉరివేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘటనలో నిందితులకు ఇప్పటికీ రిమాండ్ విధించకపోవడంపై మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ కుటుంబ సభ్యులకు మంగళవారం ధైర్యం చెప్పారు.అనంతరం విలేక రులతో ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ హత్య జరిగిన తర్వాత కూడా బాధిత కుటుంబానికి న్యాయం జరగకుండా అధికార పార్టీ నాయకులు ఒత్తిళ్లు తెస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కేసులో ఉన్న అసలు నిందితులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నా రనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. బాధిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. అవసరమైతే న్యాయపోరా టం కూడా చేస్తాం. మంత్రి సవితపై ప్రభుత్వం చర్యలు తీసుకుని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి. నింది తులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






# సైబర్ మోసాలు, మహిళలు -బాలల భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– సీఐ వెంకటేశ్వర్లు...**



కదిరి రూరల్ జూలై 21 మనం న్యూస్: సైబర్ మోసాలు మహిళలు బాలల భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంవలి కాలనీలో మంగళవారం రాత్రి వీడియో ప్రొజెక్టర్ ద్వారా ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు, బాలబాలికల భద్రత, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, అత్యవసర సేవల కోసం డయల్-112 వినియోగం, మహిళల రక్షణకు అందుబాటులో ఉన్న సేవలు, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించే విధానం తదితర అంశాలపై వీడియోల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు జరిగినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, నేరాలను ముందస్తుగా నివారించడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# పామిడిలో దొంగల హల్చల్.. నగదు,బంగారం,వెండి చోరీ



**పామిడి జులై 21 మనం న్యూస్:** స్థానిక మండల పరిధిలోనీ పట్టణంలోని ముంజు థియేటర్ సమీపంలో నరేందర్ కుటుంబం తిరుపతి వెళ్లగా, ఇదే అదునుగా చూసుకున్న దుండగులు ఇంటి తాళాలు ఇనుప రాడ్డులతో పగులగొట్టి ఇంట్లో చొరబడి ఉన్నదంతా దోచుకెళ్లారు, స్థానికులు తెలేపిన వివరాల ప్రకారం. రాత్రి ఎవ్వరు లేని వేళ దోచుకెళ్లారన్నారు,నరేందర్ కుటుంబమ్ తెలిపిన వివరాల ప్రకారం బీరువాలోని 5 తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.80 వేల నగదు, రూ.5 లక్షల డైమండ్ నగలు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.6 లక్షల విలువైన సొత్తు చోరీకి గురికాగా పామిడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# వైసిపి అధినేత జగన్ రెడ్డి ఆశీస్సులు పొందిన సాకె రామాంజనేయులు



**నార్పల జులై 21 మనంన్యూస్ :** మండలంలోని సిద్ధారచర్ల మాజీ సర్పంచ్, వైసిపి ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ఆశీస్సులను మంగళవారం పొందారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ఈ సందర్భంగా అంకితభావంతో పనిచేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించి ఆశీస్సులు అందించారు. మాజీ మంత్రి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్, యువ నాయకులు సాకే రుత్విక్, మాజీ సర్పంచ్ షాకే రామాంజనేయులు మంగళవారం మాజీ సీఎం జగన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైసీపీ పరిస్థితిని జగన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. 29 ఎన్నికల్లో మన ప్రభుత్వమే వస్తుందని ధీమాగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని మాజీ సీఎం జగన్ రెడ్డి సూచించారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు

**నార్పల : జూలై 21 మనం న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలో వైసీపీ పార్టీ బలోపేతం చేయడంలో భాగంగా మంగళవారం వైసీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్, వైసిపి యువజన కాంగ్రెస్ నాయకులు సాకే రుత్విక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాపరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు బోనాల హరికృష్ణ తదితరులు కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రభుత్వ విధానాలపై వైసీపీ పార్టీ తరఫున ఏ విధంగా పోరాడుతున్నాము అధ్యక్షుడికి తెలిపారు. రాబోవు 2029 సార్వత్రిక ఎన్నికలలోనూ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ పార్టీ గెలుపుకొరకు అవలంబించాల్సిన విధివిధానాలను అధ్యక్షుడు దిశా నిర్దేశం చేశారు. అంతకుముందుగా రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు బోనాల హరికృష్ణ పుట్టినరోజు శుభ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# వర్షాలు కురవాలని మారెమ్మ తల్లికి బోనాలు



**గాండ్లపెంట జూలై 21 మనం న్యూస్** మండల పరిధిలోని జి. పెద్దతండా గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామదేవత మారెమ్మ తల్లికి గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు తీసుకుని మేళతాళాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. రైతులు, గ్రామ పెద్దలు కలిసి వ్యవసాయానికి అనుకూలంగా వర్షాలు కురవాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ కస్టడీ నుండి పరారైన నిందితుడు అరెస్ట్..



**కదిరి జులై 21 మనం న్యూస్:** పట్టణంలోని శివాలయం నందు హుండీ చోరీకి పాల్పడిన ధర్మవరం పట్టణం తే రుబజారుకు చెందిన నిందితుడు మేకల నరసింహ ఏనరసింహా ను మంగళవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు పట్టణ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలయంలో చోరీకి పాల్పడి అరెస్టై పోలీస్ కస్టడీ నుండి తప్పించుకొని పారిపోవడంతో డి.ఎస్.పి శివ నారాయణ స్వామి ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టి నెల్లూరు జిల్లా గూడూరు రైల్వే స్టేషన్ నందు అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ పి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వెంకటేశ్వర్లు తో పాటు ఎస్సై బాబ్జాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. మహిళ కార్మికురాలు మృతి

### మరో 8 మందికి గాయాలు.. ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



**హిందూపురం (మనం న్యూస్) జూలై 21:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళా కార్మికురాలు మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన 13 మంది మహిళా కార్మికులు బీరేపల్లి సమీపంలోని గార్మెంట్ పరిశ్రమకు పనికి వెళ్లేందుకు ఆటోలో బయలుదేరారు. హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొట్నూరు ఇందిరమ్మ కాలనీ సమీపంలో, కొట్నూరు నుంచి గోరంట్ల వైపు వెళ్లే జాతీయ రహదారి బ్రిడ్జి దిగుతున్న సమయంలో ఎదురుగా వచ్చిన ప్రైవేట్ పాఠశాల బస్సును తప్పించే ప్రయత్నంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఊటుకూరు గ్రామానికి చెందిన గంగమ్మ అనే కార్మికురాలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఎనిమిది మంది మహిళా కార్మికులు గాయపడగా, స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది సహాయంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బాధితునికి ఆర్థికసాయం అందించిన శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



**నార్పల జులై 21 మనం న్యూస్ :** బొందలవాడ మేల్లంపూటి శివ కృష్ణ చౌదరి చారిటబుల్ ట్రస్ట్ తరఫున 20 వేల రూపాయలు అంధచేయడం జరిగినది... దిగుమరి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన నష్టపోయిన వడ్డీ. పెద్దిరెడ్డికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శివకృష్ణ అండగా ఉంటానని భరోసా కలిపించాడు.

## వెలగని వీధి దీపాలు

**నంబుల పూలకుంట జులై 21 మనం న్యూస్** మండల కేంద్రం బ్యాంకు నుంచి ఇంద్రాక్ష హోటల్ వరకు మెయిన్ రోడ్డు రాత్రి సమయమైతే అందాకారం రాత్రి సమయంలో పిల్లలు పెద్దలు వృద్దులు బయటికి రావాలంటే ఇబ్బంది పరిస్థితి వీధి దీపలు నిర్వహణ బాధ్యత గల అధికారులు వెలగని వీధి దీపాలు మరమ్మతలైన చేయండి లేదా కొత్తవైన ఏర్పాటు చేయండి అందాకారంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని పలుమార్లు అడిగిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు మాత్రం ఉన్నత అధికారులు అంతంత మాత్రమే ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జీవో 396 రద్దు చేయాలి

### హిందూపురంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్ల నిరసన



**హిందూపురం (మనం న్యూస్) జూలై 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు, డీటీపీ ఆపరేటర్లు, మీ సేవా కేంద్రాల నిర్వాహకులు సోమవారం నిరసన చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ, జీవో నెం.396 అమలుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారిందని ఆరోపించారు. సాంకేతిక సమస్యలతో పాటు కొత్త విధానాల కారణంగా ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ సేవలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న డాక్యుమెంట్ రైటర్లు, డీటీపీ ఆపరేటర్లు, మీ సేవా కేంద్రాల నిర్వాహకుల ఉపాధిపై కూడా ఈ జీవో ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంబంధిత వర్గాలతో చర్చించి జీవో నెం.396ను ఉపసంహరించుకోవడంతో పాటు రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూలై 20 నుంచి 31 వరకు రాష్ట్రంలోని అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఎదుట దశలవారీగా నిరసనలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షుడు హరీష్, గౌరవ అధ్యక్షులు జయరాం, రామ్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు అతావుల్లా, డీసీ, లక్ష్మీనారాయణ, సెక్రటరీలు జిలాన్ బాలాజీ, మహమ్మద్, హనుమంతరెడ్డి, రఫీక్, మణికంఠతో పాటు డాక్యుమెంట్ రైటర్లు, డీటీపీ ఆపరేటర్లు, మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, రిజిస్ట్రేషన్ సేవలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## కదిరిలో కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో



**కదిరి రూరల్ జూలై 21 మనం న్యూస్:** ఢిల్లీలో యువకులపై జరిగిన పోలీసుల దాడిని ఖండిస్తూ శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేఎస్ షానవాజ్ ఆధ్వ ర్యంలో మంగళవారం స్థానిక ఇందిరాగాంధీ సర్కిల్ నందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశానికి భవిష్యత్తును నిర్ణయించే యువకులు విద్యార్థుల మీద భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దాడి చేయడం, ఈ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాలలో దాదాపు 152 సార్లు పేపర్ లీక్ చేయడం జరిగిందనీ నీట్, యూపీఎస్సీ లాంటి పరీక్షల్లో కూడా పేపర్ లీకుల జరగడం వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకోవడం జరిగిందని. దేశంలో ఉన్న యువత ఈ అన్యాయాన్ని భరించలేక తమ భవిష్యత్తు కోసం తమ ఉద్యోగాల కోసం మంచి విద్య కోసం తమకు న్యాయం చేయాలని చెప్పి జంతర్మంతర్ వద్ద గాంధీ మార్గంలో దీక్ష చేస్తూ ఉంటే భారతీయ జనతా పార్టీ ఈ దేశ యువత క్రిమినల్స్‌గా భావించి పోలీసుల చేత రక్తం వచ్చేటట్టు లాఠీచార్జ్ చేయించడం ఇది పిరికిపంద చర్య అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అల్లాబకష్ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైనుల్లా డిసిసి ఉపాధ్యక్షుడు నాగభూషణం డిసిసి కార్యదర్శిలు బాబు సుజాత్ ఖాన్ కదిరి రూరల్ మండల అధ్యక్షులు నాగేంద్ర , గౌస్ , సురేష్ , రియాజ్ బాషా మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అయాజ్, షబ్బీర్ రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

### - ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ డిమాండ్.



**హిందూపురం (మనం న్యూస్) జూలై 21:** ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభు త్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్టీయూ శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఎస్టీయూ ఆంధ్రప్రదేశ్ హిందూపురం మున్సిపల్ శాఖ అధ్యక్షుడు సమీవుల్లా, ప్రధాన కార్యదర్శి రాము ఆధ్వర్యంలో అజీజియా మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. పీఆర్సీ గడువు ముగిసి 30 నెలలు కావస్తున్నందున వెంటనే కొత్త పీఆర్సీ కమిషన్‌ను నియమించి 30 శాతం ఇంటరిమ్ రిలీఫ్ (ఐఆర్) ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని కోరారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం పదోన్నతులు పొంది తిరిగి రివర్స్ అయిన ఉపాధ్యాయుల సేవలను ఉద్యోగంలో చేరిన తేదీ నుంచే పరిగణించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే విద్యా వాలంటీర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు వసీం, జిల్లా కార్యదర్శి జబి ఉల్లా, మున్సిపల్ ఉపాధ్యక్షుడు రాయల్ హరి, గౌరవ అధ్యక్షులు కుమార్, తిరుపతయ్య, విలియమ్, ఇమ్రాన్, ఇజహర్, శాంతాబాయి, అఖిఫా, తస్లీమా, హసీనాబాను, నాజియా, నస్రత్, షాహిదాతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిగా కొంగనపల్లి సురేంద్ర



**కళ్యాణదుర్గం: జూలై 21 మనం న్యూస్:** స్థానిక శ్రీ త్యాగరాజు మందిరంలో నాయి బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంఘం భవిష్యత్ కార్యాచరణ, సభ్యుల సంక్షేమంపై చర్చించడంతో పాటు, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పట్టణ అధ్యక్షులు: కొంగనపల్లి సురేంద్ర

ఉపాధ్యక్షులు: చిన్నంపల్లి వెంకటేశులు గౌరవ అధ్యక్షులుగా ముదిగల్లు జమునాథ్ వన్నూరు స్వామి కార్యదర్శిగా ఆదిమూర్తి ట్రెజరర్ తిమ్మప్ప తదితరులు కార్యవర్గం, సంఘ సభ్యులందరి ప్రకటించారు సర్వసమ్మతితో ఈ నియామకాలు ఏకగ్రీవంగా జరిగినట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొంగనపల్లి సురేంద్ర మరియు ఉపాధ్యక్షులు చిన్నంపల్లి వెంకటేశులు మాట్లాడుతూ... తమపై అచంచలమైన నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన సంఘం నాయకులకు, కుల బాంధవులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణుల సంక్షేమం, ఐక్యత మరియు సంఘ సర్వోముఖాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని వారు స్పష్టం చేశారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో మరింత ముందుకు తీసుకువెళ్తామని, సమాజంలో సంఘం గౌరవాన్ని ఇనుమడింపజేసేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, నాయకులు, పలువురు కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఘనంగా అభినందనలు తెలిపారు.

## గిరిజన సలహా మండలి సభ్యుడుకు అధికారిక ప్రోటోకాల్ కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు




**పుట్టపర్తి జూలై 21: మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు సభావత్ సోమ్లా నాయక్ కు శ్రీ సత్యసాయి జిల్లాలో అధికారిక పర్యటనలు, సమావేశాలు నిర్వహించినప్పుడు ప్రభుత్వ ప్రోటోకాల్ అధికారిక మర్యాదలు కల్పించాలని జిల్లా స్థాయి అధికారులకు అధికారిక ఆదేశాలు జారీ అయినట్లు గిరిజన సలహా మండలి సభ్యులు సభావత్ సోమ్ లానాయక్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కె. మోహన రామ్ ఆర్ సి నెంబర్ ఏ 1/డి ఎస్ టి డబ్లు ఈ ఓ 50/2026 ఈ నెల 15తేదీ ప్రభుత్వం ద్వారా అన్ని ఆర్డీవోలు, డీఎస్పీలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, జిల్లా విద్యాశాఖ అధికారి సహా జిల్లా అధికారులకు సూచనలు జారీ చేశారన్నారు. గిరిజన సంక్షేమానికి సంబంధించిన వినతులు, సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారన్నారు. ఈ సందర్భంగా గిరిజన సలహా మండలి సభ్యులు సభావత్ సోమ్లా నాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, సంక్షేమం అభివృద్ధి కోసం మరింత బాధ్యతతో కృషి చేస్తానని, గిరిజనులకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయనతెలిపారు. కూటమి ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన అభినందించారు.